
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 03, సెప్టెంబర్ 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## తగ్గుముఖం పట్టిన వరద

**విజయవాడ,మహానాడు:**

వర్షాలు తగ్గడంతో విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణా నదికి వరద ప్రవాహం తగ్గుముఖం పడుతోంది. బ్యారేజ్ వద్ద 11.41 లక్షల క్యూసెక్కుల నుంచి ప్రస్తుతం 11.31 లక్షల క్యూసెక్కులకు వరద ప్రవాహం తగ్గింది. రేపటికి మరింతగా తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం వరద తగ్గడంతో సహాయక చర్యలు ముమ్మరంగా చేపడుతున్నామని అధికారులు తెలుపుతున్నారు. ఇది విజయవాడ వాసులకు ఉపశమనం కలిగించే విషయం.



## బాధితులపై ఐపిఎస్‌ల
# 'వరద కుట్ర'

- కూటమి సర్కారుపై ద్వేషం రగిలించే వ్యూహం?
- వీఆర్‌కు పంపినా మారని ఆ ఐపిఎస్‌లు
- జగన్ భక్త ఐపిఎస్‌ల కుట్ర వెల్లడించిన మంత్రి
- బాధితులకు సాయంపై కదిలిన యంత్రాంగం
- బాబు ఆదేశాలతో గంటల్లోనే సరుకులు, ఇతర సామాగ్రి
- పంపిణీని అడ్డుకున్న జగన్‌భక్త ఐపిఎస్‌లు
- ఫలితంగా ఆలస్యమైన సరకుల పంపిణీ
- కొల్లి, విజయారావు, రఘువీరారెడ్డి, శ్రీకాంత్, సత్యానంద్, గోపాలకృష్ణపై మంత్రి ఫిర్యాదు
- వారి తీరుపై మండిపడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబు
- మీ పద్ధతి మారలేదా అంటూ సీరియస్
- ఇష్టం లేకపోతే ఉద్యోగం మానేయమని హెచ్చరిక
- పంపిణీ ఆలస్యంపై నివేదిక ఇవ్వాలని ఆదేశం
- సర్కారుకు అప్రతిష్ఠ తీసుకురావాలన్నదే వారి లక్ష్యమా?
- బయటపడ్డ ఐపిఎస్‌ల కుట్ర
- మండిపడుతున్న బాధితులు



**(మార్తి సుబ్రహ్మణ్యం)**

వారంతా గతంలో జగన్‌కు వీరభక్తగణ ఐపిఎస్ బ్యాచ్. ఆయనంటే ప్రాణం పెట్టేంత అభిమానం. ఇక కులాభిమానం వేరే ముచ్చట. జగనన్న చూసిరమ్మంటే కాల్చివచ్చే రకాలు. ఐదేళ్లలో జగనన్న కళ్లలో మెరుపుల కోసం చేయని అరాచకాలు లేవు. దాటని నిబంధనలంటూ లేవు. జగన్ అధికారాన్ని జనం కూల్చివేసిన తర్వాత, ఈ వైసీఐపిఎస్ బ్యాచ్‌ను సర్కారు వీఆర్‌లో పెట్టింది. వీరందరినీ రోజూ ఆఫీసుకు వచ్చి, సాయంత్రం దాకా కూర్చుని వెళ్లాలని డీజీపీ ఆదేశాలు జారీ చేశారు.

అయినా వీరికి జగనంటే మోజు-క్రేజు తగ్గలేదు. తమను వీఆర్‌కు పంపిన కూటమిపై పగ కూడా తగ్గలేదు. ఆ కసిని వారంతా వరదలో చిక్కుకున్న బాధితులపై చూపారు. సర్కారు సాయం బాధితులకు అందకుండా అడ్డుకోవడం ద్వారా, పరోక్షంగా జగనన్నకు సాయం.. పరోక్షంగా కూటమిపై జనంలో ద్వేషం రగిలించాలన్నదే ఈ సార్ల అసలు కుట్ర.

కానీ ఈ ఖాకీల కుట్ర అడ్డం తిరిగింది. దానిని తెలుసుకున్న మంత్రి, సీఎంకు అసలు సంగతి చేరవేశారు. ఫలితంగా శాంతంగా ఉండే చంద్రబాబు అగ్గిరాముడయ్యారు. ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే, తట్టాబుట్టా సర్దుకుని వెళ్లిపొమ్మని హెచ్చరించారు. అదే ఇప్పుడు హాట్ టాపిక్.

విజయవాడ వి'లయ'వాడగా మారిన నేపథ్యంలో, సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు అక్కడే ఉంది సహాయ కార్యక్రమాలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఏడు పదుల వయసులో కూడా, కుర్రాడి మాదిరిగా నీళ్లలో నడుచుకుంటూ వెళ్లి బాధితుల్లో ధైర్యం నింపుతున్నారు. వరదలో చిక్కుకున్న బాధితులకు, ఆహారం పంపిణీ చేసేందుకు తనకున్న అన్ని మార్గాలూ అన్వేషించారు. ప్రైవేట్ హోటల్స్

మిగతా.. 2లో





## ఆహారం, మంచినీరు
# సమయానికి అందించండి

- వరదలపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, మహానాడు:**

బుడమేరుతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై సీఎం చంద్రబాబు సోమవారం అధికారులతో సమీక్షించారు. వరద బాధితులకు సమయానికి ఆహారం, మంచినీరు అందించాలని కోరారు. విధుల్లో ఉన్న హెలికాప్టర్ ద్వారా అందుతున్న సాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన హెలికాప్టర్లను కూడా వీలైనంత త్వరగా రప్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆహార పంపిణీ ఎంతమేరకు పంపిణీ చేశారో డివిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇతర జిల్లాల్లో తయారు చేసి తరలిస్తున్న ఆహారంపైనా ఆరా తీశారు. పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి దుస్తులు సిద్ధంగా ఉంచాలని, బాధితుల సెల్ ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని, కమ్యూనికేషన్ లో అంతరాయం ఏర్పడకుండా చూడాలని సీఎం కోరారు. ఆహారంతో పాటు పండ్ల పంపిణీకి కూడా ఏర్పాట్లు చేయాలని, రానున్న రెండురోజుల్లో బాధితులకు అందించేందుకు కూరగాయలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సమస్యను రెండుమూడు రోజుల పాటు ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కోరారు.




## బాధితుల కోసం 2లో డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ



## రెండు రాష్ట్రాలకు తన పెన్షన్ ఇచ్చిన వెంకయ్యనాయుడు

- కొడుకు, కుమార్తె విరాళాలు
- తెలుగు రాష్ట్రాల్లో వరద కష్టాలపై భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు విచారం
- వ్యక్తిగత పెన్షన్ నుంచి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధులకు రూపాయలు ఐదు లక్షల చొప్పున సహాయం
- ముప్పవరపు ఫౌండేషన్ తరపున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు
- స్వర్ణ భారత్ ట్రస్ట్ నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు
- నష్టం నన్ను తీవ్రంగా కలచివేసింది
- పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు



**విజయవాడ, మహానాడు:**

కుండ పోత వర్షాలు, ఉధృతమైన వరదలతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వాటిల్లుతున్న నష్టం నన్ను తీవ్రంగా కలచి వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫోన్ చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత పరిస్థితిని వివరించి,

మిగతా.. 2లో

## దేవుడిపై భారం వేసే ప్రభుత్వంతో
## ఏం ప్రయోజనం?

- తెలంగాణలో వరదలు బాధించాయంటూ రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌పై కేటీఆర్ ఆగ్రహం
- ప్రజల ప్రాణాలు కాపాడటంలో, వరద సహాయక చర్యల్లో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ మండిపాటు
- ప్రకటనలతో సరిపెట్టకుండా తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకుంటే మీ ప్రభుత్వ నిర్వాకం బయట పడుతుందన్న కేటీఆర్



**హైదరాబాద్,మహానాడు:**

తెలంగాణలో వరదల బారి నుంచి ప్రజలను కాపాడి వారికి భరోసా కల్పించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణ లో ఏర్పడిన పరిస్థితులు తనను ఆవేదనకు గురిచేశాయని...ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెలంగాణ ప్రభుత్వం అవిశ్రాంతంగా చర్యలు చేపట్టిందంటూ రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌కు సమాధానంగా కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు.

కేవలం బాధపడతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లుగా ప్రకటనలు చేస్తే సరిపోదని రాహుల్ గాంధీకి సూచించారు. తెలంగాణలో నిజంగా ప్రభుత్వం తరపున చేయాల్సిన సహాయక

మిగతా.. 2లో

# జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- వర్షాల వల్ల రాష్ట్రంలో 5438 కోట్ల నష్టం
- పంట దెబ్బతిన్న ప్రతి ఎకరానికి 10 వేలు పరిహారం
- ప్రతి ఇంటికి తక్షణ సాయంగా రూ.పదివేలు
- పర్యటించాలని ప్రధానమంత్రి మోదీకి విజ్ఞప్తి చేశా
- తెలంగాణలో ప్రతిపక్ష నేత మౌన ముద్ర
- జాతీయ విపత్తుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎందుకు అడగడం లేదు?
- ఖమ్మం సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



**ఖమ్మం,మహానాడు:**

భారీ వర్షాల వల్ల జనజీవితం అతలాకుతలం అయింది. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు. భారీ వర్షాల వల్ల 16 మంది ప్రాణాలు కోల్పోయారు. క్షేత్రస్థాయి

మిగతా.. 2లో



రాజకీయంగా సోషల్ మీడియాలో బతికేస్తున్న కేటీఆర్, హరీష్

5లో



వరదకు ఎదురీది..

3లో




రంగంలోకి నేవీ హెలికాప్టర్లు

8లో



రహదారులు, భవనాల రక్షణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

8లో



# జగన్‌కు జనం ఝలక్

- సర్కారు సాయం అందటం లేదని చెప్పించాలనుకున్న జగన్
- సాయం అందుతోందన్న మహిళల జవాబుతో షాక్
- సర్కారు ఇంతకంటే ఇంకేం చేస్తుందని జగన్‌కే క్లాసు ఇచ్చిన మహిళలు
- బె'జల'వాడ పాపం మీరేనన్న విమర్శలు ప్రస్తావించిన మీడియా
- జవాబు చెప్పకుండానే వెళ్లిపోయిన జగన్
- జగన్ బురద రాజకీయం బూమెరాంగ్



**(సుబ్బు)**

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ బురదరాజకీయం బూమెరాంగయింది. సర్కారు సాయం చేయడం లేదంటూ జనంతో చెప్పించాలనుకున్న ఆయన ప్రయత్నం బెడిసి కొట్టింది. బెజవాడలో భారీ వర్షాలు కురిసి, జనజీవనం అస్తవ్యవస్థమైన నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా బోటు ఎక్కి లైఫ్ జాకెట్ వేసుకుని మరీ తెల్లవారు ఝాము వరకూ జనంలోనే


మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 03, సెప్టెంబర్ 2024




## ● మేము సైతం

భారీ వర్షాలతో తలెత్తిన వరదతో బాధితులుగా మారిన వారికి బాసటగా నిలిచేందుకు విజయవాడకు చెందిన ముగ్గురు అక్కాచెల్లెల్లు ముందుకు వచ్చారు. తమ వంతు సాయంగా బాధితుల కోసం ఒక్కొక్కరు రూ.50వేల చొప్పున ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రికి అందించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో ఉన్న సీఎంను కలిసి విజయలక్ష్మీ, నిర్మాలాదేవి, రాణి అనే ముగ్గురు అక్కా చెల్లెళ్లు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారిని సీఎం అభినందించారు.



## బాధితుల కోసం డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ

విజయవాడలో ఇరుకు ప్రాంతాల్లో ఉన్న వరద బాధితులకు డ్రోన్ల ద్వారా ఆహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు ఇచ్చే విధానాన్ని కలెక్టరేట్లో సీఎం చంద్రబాబు పరిశీలించారు. 8-10 కేజీల వరకు ఫుడ్, మెడిసిన్, నీటిని డ్రోన్ల ద్వారా సరఫరా చేసేందుకు అధికారులు సన్నద్ధమం అవుతున్నారు. ఎంత వీలుంటే అన్ని ఫుడ్ డెలివరీ డ్రోన్లు సిద్ధం చేసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## రెండు రాష్ట్రాలకు తన పెన్షన్ ఇచ్చిన వెంకయ్యనాయుడు

(మొదటిపేజీ తరువాయి..)

వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాను. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోఇప్పటికే మాట్లాడానని, అక్కడి ప్రభుత్వాల యంత్రాంగాలతో, కేంద్ర అధికారులు టచ్ లో ఉన్నారని ప్రధానమంత్రి చెప్పారు.

రెండు రాష్ట్రాలకు తగిన సహాయ సహకారాలు అంద జేస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. నా వంతు సహ కారంగా నా వ్యక్తిగత పెన్షన్ నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఐదు లక్షల రూపాయలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఐదు లక్షల రూపాయలు సహాయ చర్యల నిమిత్తం పంపించాను.

ఈ కష్టకాలంలో ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. యువత కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మా కుమారుడు ముప్పవరపు హర్షవర్ధన్ నిర్వహిస్తున్న ముప్పవరపు ఫౌండేషన్ తరపునఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయ నిధికి రూ2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు.

మా కుమార్తె దీపా వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణ భారత్ ట్రస్ట్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు.

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి..)

నష్టాలను పరిశీలించేందుకు వచ్చాను. ప్రభుత్వం అండగా ఉంటుందనే విశ్వాసం కల్పిస్తున్నాం.

వరదల కారణంగా అంటురోగాలు వచ్చే ప్రమాదం ఉంది. వైద్య ఆరోగ్య శాఖాధికారులు చర్యలు తీసుకోవాలి. తక్షణం స్పందించడం ద్వారా నష్టాన్ని తగ్గించాం. భేషజాలకు పోకుండా



కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి సాయం కోరాం. తక్షణమే జాతీయ విపత్తు గా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం. నాలుగు నుంచి ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. వర్షాల వల్ల రాష్ట్రంలో 5438 కోట్ల నష్టం జరిగింది.

తెలంగాణ లో పర్యటించాలని ప్రధానమంత్రి మోదీకి విజ్ఞప్తి చేశాను. ఇది కష్ట సమయం. పక్క రాష్ట్రంలో ప్రతిపక్ష నేత ప్రజల దగ్గర కు వెళ్తున్నారు. తెలంగాణలో ప్రతిపక్ష నేత మౌన ముద్ర దాల్చారు. కేటీఆర్ అమెరికాలో ఎంజాయ్ చేస్తూ మంత్రులు పనిచేయడం లేదని విమర్శలు చేస్తున్నారు. జాతీయ విపత్తు గా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎందుకు అడగడం లేదు?

రాజకీయ ప్రయోజనాల కోసం మేము పనిచేయం.వర్షాల కారణంగా జనం సర్వం కోల్పోయారు. ప్రజలకు చిల్లిగవ్వ కూడా కల్వకుంట్ల కుటుంబం ఇవ్వదు. కల్వకుంట్ల కుటుంబం దోచుకున్న రూ. లక్షల కోట్ల సొమ్ములో

రూ. వెయ్యి కోట్లో.. రూ. రెండు వేల కోట్లో బాధితులకు సహాయంగా ఇవ్వవచ్చు కదా? చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తాం.

పంట దెబ్బతిన్న ప్రతి ఎకరానికి 10 వేలు పరిహారం ఇస్తాం. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఇంటికి తక్షణ సాయంగా రూ.పదివేలు ఇస్తున్నాం. తక్షణ అవసరాల కోసం జిల్లాకలెక్టర్ ఖాతాలో ఐదు కోట్లు వేశాం. వరదలపై గత



ప్రభుత్వం ఒక పాలసీ ని కూడా రూపొందించలేదు.

రాష్ట్రంలోని యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేశాం. ఇళ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. రాబోయే ఐదారు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపైన చర్యలు తీసుకోవాలి. వరద సహాయక చర్యల్లో పోలీసులు పాల్గొనాలి.

ప్రజల ను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. కొన్ని పార్టీలకు చెందిన మీడియా పోకడలు మారకపోతే ప్రజలే చూస్తారు. వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకోవాలి. ఖమ్మం జిల్లా మంత్రులతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాగా పనిచేస్తున్నారు.

## వరద సహాయ చర్యల కోసం రూ.1 కోటి విరాళం

### సీఎం చంద్రబాబుకు చెక్కు అందించిన ఎన్ఆర్ఐ గుత్తికొండ శ్రీనివాస్

విజయవాడ,మహానాడు: రాష్ట్రంలో భారీ ఎత్తను సంభవించిన వరదలతో ముంపు బాధితులు పడుతున్న ఇబ్బందులను చూసి ఎన్ఆర్ఐ, పారిశ్రామిక వేత్త గుత్తికొండ శ్రీనివాస్ చలించిపోయారు. బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సాయంలో తన వంతుగా భాగస్వామి అయ్యేందుకు సీఎం సహాయ నిధికి విరాళం అందించారు. ఈ మేరకు సోమవారం సీఎం



చంద్రబాబు నాయుడుని విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో కలిసి రూ.1 కోటి చెక్కును అందించారు. వరద బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు తనను ఎంతో బాధకు గురి చేశాయని, వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో పాలుపంచుకునేందుకు విరాళం అందించానని శ్రీనివాస్ అన్నారు. ధార్మిక కార్యక్రమాలకు శ్రీనివాస్ ఎక్కువగా విరాళాలు ఇస్తారని, గతంలోనూ కాణిపాకం దేవాలయాభివృద్ధికి రూ.18 కోట్లు అందజేశారని సీఎం చంద్రబాబు అన్నారు. విపత్తు సమయంలో ముందుకొచ్చి విరాళం అందించినందుకుగాను శ్రీనివాస్ ను సీఎం అభినందించారు.

## కలెక్టరేట్‌ల్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేయండి

● వర్షాలు, వరద సాయంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, మహానాడు: కలెక్టరేట్ ల్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని, భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాల్లో అధికారులు అలర్ట్ గా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వ్యవస్థను సన్నద్ధంగా ఉంచుకోవాలి.. భారీ వర్షాల



సమయంలో అత్యవసర సేవల కోసం రాష్ట్రంలోని 8 పోలీస్ బెటాలియన్లకు ఎన్డీఆర్ఎఫ్ తరహా లో శిక్షణ ఇవ్వాలి. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సాయం. ప్రజలకు జరిగిన నష్టంపై తక్షణమే అధికారులు



స్పందించాలి.

వరదల్లో చనిపోయిన పశువులు, మేకలు, గొర్రెలకు పరిహారం పెంచాలి. వరద నష్టం పైన కేంద్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలి.

తక్షణమే కేంద్ర సాయం కోరుతు లేఖ.. జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతు లేఖ.. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభావిత జిల్లాలు ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం, మహబూబా బాద్, సూర్యాపేట కలెక్టర్ల లకు తక్షణ సాయం కోసం 5 కోట్లు విడుదల చేయాలని ఉన్నతాధి కారులకు సూచించారు. వర్షాల సమయంలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కమిషనర్లు చర్యలు తీసు కోవాలి... వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలి... విద్యుత్ సరఫరాలో తలెత్తే సమ స్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.

## దేవుడిపై భారం వేసే ప్రభుత్వంతో ఏం ప్రయోజనం?

(మొదటిపేజీ తరువాయి..)

కార్యక్రమాలను చిత్తశుద్ధితో చేస్తున్నారో లేదో తెలుసు కుంటే రాష్ట్రంలో మీ ప్రభుత్వం నిర్వాకం తెలిసి వస్తుందని రాహుల్ గాంధీకి చురకంటించారు.

మీ పార్టీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ ఛిన్నాభిన్నామైందని కేటీఆర్ అన్నారు. నిజంగా మీకు తెలంగాణపై శ్రద్ధ ఉండి ఉంటే మీ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యపు, తప్పుడు చర్యలను మీరెందుకు తప్పుబట్టలేదంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ చేస్తున్న ఉద్దేశ పూర్వక నిర్లక్ష్యం కారణంగా ప్రజల్లో రోజురోజుకు మీ పార్టీపై విశ్వాసం సన్నగిల్లుతోందని రాహుల్ గాంధీకి కేటీఆర్ చెప్పారు.

తెలంగాణ వరదల్లో ప్రాణ నష్టం, ప్రజలు పడుతున్న ఇబ్బందులకు చేతగాని మీ ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. వరదల్లో చిక్కుకున్న ప్రజలను దేవుడే కాపాడాలంటూ ప్రభుత్వ పెద్దలే మాట్లాడుతుంటే...ఇంకా మీ ప్రభుత్వం ఉండి ప్రయోజనం ఏమిటనీ రాహుల్ గాంధీని కేటీఆర్ నిలదీశారు.

## జగన్‌కు జనం ఝలక్

(మొదటిపేజీ తరువాయి..)

తిరుగుతున్నారు.

మోకాలిలోతు నీటిలో దిగి, బాధితులకు భరోసా ఇస్తున్నారు. గంటల వ్యవధిలోనే బాధితులకు ఆహారం సమకూర్చారు. కలెక్టర్ క్యాంపు ఆఫీసులోనే బైఠాయించి, విజయవాడ వీధుల్లో తిరుగుతున్నారు. ఒక సీఎం ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో భద్రతను లెక్కచేయకుండా, అన్నేసిసార్లు వరద నీటిలో తిరగడం భారతదేశ చరిత్రలోనే తొలిసారి చూసిన దృశ్యం. చివరకు టీడీపీని వ్యతిరేకించే కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి చింతా మోహన్, వామక్ష నేతలుసైతం చంద్రబాబు పనితీరుపై ప్రశంసల జల్లు కురిపించారు.

ఈ క్రమంలో ఇప్పటివరకూ బెంగళూరులో సేదదీరిన వైసీపీ అధినేత జగన్, సోమవారం బెజవాడలో ముంపునకు గురైన ప్రాంతాల్లో పర్యటించారు. అంతవరకూ బాగానే ఉంది. పీకల్లోతు కష్టాల్లో ఉన్న బాధితులను పరామర్శించి, భరోసా ఇవ్వడం స్వాగతించదగ్గదే. అయితే అందులో కూడా బురదరాజకీయం ప్రదర్శిస్తే, సహజంగానే చేదు అనుభవం ఎదురవుతుంది. సరిగ్గా జగన్‌కూ అదే ఎదురయింది.

మహిళల వద్దకు వెళ్లిన జగన్.. ఏమ్మా మీకు ప్రభుత్వ సాయం అందుతుందా? అధికారులెవరైనా వచ్చారా? మిమ్మల్ని ఎవరైనా పలకరించారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఆయన ప్రశ్నల్లో.. చంద్రబాబు సర్కారు నుంచి కించిత్తు సాయం అందడం లేదని వారితో చెప్పించడమే ఆయన అసలు తపన అని మెడ మీద తల ఉన్న ఎవరికైనా సులభంగా అర్ధమవుతూనే ఉంది.

ఒకవేళ మహిళలు ఆయన ఆశించినట్లుగానే స్పందించి, మాకు నయాపైసా సాయం అందటం లేదు. మా దగ్గరకు ఎవరూ రావడం లేదని చెబితే... దాన్ని పట్టుకుని తన సొంత మీడియాలో గత్తర చేసి, మళ్లీ దాన్నే ట్వీట్ చేసి సోషల్‌మీడియాలో రచ్చ చేయాలన్నది జగన్ కవిహృదయం అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.

ఆవిధంగా జగన్ అనుకున్నది అనుకున్నట్లు జరిగి ఉంటే బాగానే ఉండేది. కానీ అందుకు భిన్నంగా స్పందించిన, ఆ మహిళలు జగన్‌ను తీవ్ర నిరాశకు చేశారు. 'మాకు అన్నీ బాగున్నాయి. అన్నీ ఇస్తున్నారు. అయినా పాపం ఈ పరిస్థితిలో వాళ్లు ఇంతకంటే ఏం చేస్తార'ంటూ చెప్పడంతో, జగన్ ఝలక్ తినాల్సి వచ్చింది.

అయితే అప్పటికీ నిరాశ చెందకుండా ఏదో ప్రశ్నలు వేయబోతుంటే.. 'ఇక వచ్చిన పని చూస్కోండి' అన్నట్లు.. ఆయన వైపు ఒక లుక్ ఇచ్చిన ఆ మహిళలు వెళ్లిపోయారు. ఇవన్నీ ఏదో కల్పిత గాథలు కావు. సోషల్‌మీడియాలో వచ్చిన వీడియోలే. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తోంది.

ఈ సందర్భంలో అక్కడ ఉన్న మీడియా, జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించింది. విజయవాడలో జలప్రళయానికి మీరే కారణమంటున్నారు కదా? అన్న ప్రశ్నలకు ఆయన జవాబివ్వకుండా తుర్రుమన్నారు. అంతకుముందు జగన్ యధావిధిగా.. బాధితులను ఆదుకోవడంలో సర్కారు విఫలమయిందని, వర్షం హెచ్చరికలు ముందే వచ్చినా పట్టించుకోలేదని విమర్శించారు.

## బాధితులపై ఐపిఎస్‌ల 'వరద కుట్ర'

(మొదటిపేజీ తరువాయి..)

యజమానుల సంఘం, దుర్గగుడి ఈఓ, ఇంకా ఇతర సంస్థలతో మాట్లాడి ఆహారం తయారు చేయాలని సూచించారు. దానికి అంగీకరించిన వారు యుద్ధప్రాతిపదికన వాటిని తయారుచేసి, కొన్ని గంటల్లోనే బాధితులకు అందించే ప్రయత్నాలు చేశారు.

అయితే ఆ పంపిణీని డ్యూటీలో ఉన్న ఐపిఎస్ కొల్లి రఘురామిరెడ్డి, విజయారావు, రఘువీరారెడ్డి, శ్రీకాంత్, సత్యానంద్, గోపాలకృష్ణ అడ్డుకున్నట్లు తెలుసుకున్న మంత్రి.. వాటి వివరాలను సీఎం చంద్రబాబుకు సమీక్ష సమావేశం జరుగుతుండగనే, స్లిప్పు మీద రాసి పంపించారు. ఆ మేరకు ఆహార పదార్థాల వాహనాలను, ఎవరు ఎక్కడ అడ్డుకున్న వివరాలను మంత్రి చంద్రబాబుకు వివరించారు.

నిజానికి ఇలాంటి విపత్తు సందర్భంలో ఏ ప్రభుత్వాలయినా నిబంధనలు, ఆదేశాలు పెద్దగా పట్టించుకోవు. బాధితుడికి తక్షణ సాయం చేసేందుకే ప్రయత్నిస్తుంటాయి. కానీ ఆ ఐపిఎస్‌ల తీరు మాత్రం.. పంపిణీని ఆలస్యం చేయడం ద్వారా, ప్రభుత్వంపై బాధితుల్లో వ్యతిరేకత పోగుచేయాలన్న దుర్బుద్ధి ఉన్నట్లు మంత్రి గ్రహించారు.

దానితో అగ్గిరాముడైన చంద్రబాబునాయుడు.. వీరిని వీఆర్‌కు పంపినా ఇంకా మారలేదా? మీకు ఇష్టంలేకపోతే ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోండి అని హెచ్చరించారు. వాహనాల పంపిణీ ఎందుకు ఆలస్యం అయిందో తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. 'మనం రాత్రి పగలు ఇంత కష్టపడుతుంటే ఇలాంటి వాళ్లు చేసే పనుల వల్ల బాధితులకు వేగంగా సాయం చే యలేని పరిస్థితి వస్తుంది. నా మీద కోపం బాధితులపై చూపించడం బాధాకరం. వ్యవస్థలో ఇలాంటి చీడపరుగులు కూడా ఉంటారు' అని అధికారుల వద్ద వ్యాఖ్యానించారు.

అయితే ఈ విషయం సోషల్‌మీడియా వార్తల ద్వారా తెలుసుకున్న బాధితులు.. వైసీఐపీఎస్ అధికారులపై కారాలు మిరియాలు రువ్వుతున్నారు.

3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 03, సెప్టెంబర్ 2024



# ఫలించిన బాబు ప్రయత్నాలు

- రంగంలోకి దిగిన పవర్‌బోట్స్, 6 హెలికాప్టర్లు
- ప్రైవేట్ హొటల్స్, దుర్గగుడి, అక్షయపాత్రల ద్వారా ప్రభుత్వం ఆహారం
- కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే మా మొదటి ప్రాధాన్యత
- సీఎం చంద్రబాబు

విజయవాడ,మహానాడు:

విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్ర బాబుపర్యటించారు. బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ సాయం అందుతుందని చంద్రబాబు వివరిం చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నాలు ఫలించాయి. విజయవాడకు పవర్ బోట్స్ చేరుకున్నాయి. ఈ విషయమై ఆదివారం నాడు కేంద్ర ప్రభుత్వంతో సీఎం మాట్లాడారు. ఈ క్రమంలోనే వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడకు బోట్స్ చేరుకున్నాయి. వీటి ద్వారా సింగ్ నగర్ ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ చేశారు. మరోవైపు ఇళ్లనుంచి బాధితులను బయటకు తెచ్చే పనులు వేగవంతమయ్యాయి.

చంద్రబాబు నిరంతర సమీక్షలు, మానిటరింగ్తో అధికార యంత్రాంగం సహాయ చర్యలను ముమ్మరం చేసింది. పునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా ఇవ్వాలని ఆయన సూచించారు. మరోవైపు ప్రైవేట్ హొటల్స్, దుర్గగుడి, అక్షయపాత్రల ద్వారా ప్రభుత్వం ఆహారం సమకూర్చింది. నిరంతర పర్యవేక్షణతో అధికారులు ఆహారం సిద్ధం చేసి పంపిణీ చేపట్టారు. స్వయంగా చంద్రబాబు రంగంలోకి దిగి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

### మరోసారి పర్యటించిన చంద్రబాబు

ఈ క్రమంలోనే విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు మరోసారి పర్యటించారు. జోరు వర్షంలో బోటు ఎక్కి సింగ్‌నగర్‌కు వెళ్లి బాధితులను పరామర్శించారు. ఉదయమే ఆహారం అందిందా అని వారిని అడిగి తెలుసుకున్నారు. తమకు ఆహారం, తాగునీరు అందాయని ఆయనకు తెలిపారు. తనతో పాటు వచ్చిన మంత్రులను ఇతర ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే సింగ్‌నగర్ నుంచి ఇతర ప్రాంతాలకుమంత్రులు నారాయణ, కొండపల్లి, కొల్లు రవీంద్ర వెళ్లారు.

వరద బాధితులకు ఆహారం, తాగునీటి పంపిణీ జరుగుతోందని చంద్రబాబు అన్నారు. సహాయచర్యలను మరింత ముమ్మరం చేస్తున్నామని చెప్పారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ సాయం అందుతుందని పేర్కొన్నారు. 6 హెలికాప్టర్లు వస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బోట్ల సంఖ్య కూడా పెంచుతున్నామని పేర్కొన్నారు. వర్షం పడుతున్నా వరద బాధితులకు సాయం ఆపట్లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే తమ మొదటి ప్రాధాన్యతని చంద్రబాబు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఎప్పటికీ రానంత వరద వస్తోందని చెప్పారు. తానే స్వయంగా వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు వివరించారు. వరద బాధితులకు అన్నిరకాల సహాయ కార్యక్రమాలు అందజేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

### ఉన్నతాధికారులతో మరోసారి సమీక్ష

అనంతరం చంద్రబాబు ఉన్నతాధికారులతో మరోసారి సమీక్షించారు. హెలికాప్టర్ల ద్వారా ఆహారం, నీళ్లు, పాలు అందజేయాలని ఆదేశించారు. మూడు పూటలా బాధితులకు ఆహారం అందించాలని చెప్పారు. చిన్నారులు, గర్భిణులను పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. బోట్లు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో మ్యాపింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఒకే ప్రాంతంలో కాకుండా మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లాలన్నారు.

ఈ క్రమంలోనే కృష్ణా నదికి వస్తున్న వరద నీటిపైనా సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నానికి కొంతమేరకు వరద ప్రవాహం తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు చంద్రబాబుకు తెలిపారు.

ఈ క్రమంలోనే లంకగ్రామాల్లో సమస్యలపై అధికారులను అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్లను ఆదేశించారు.

# ఏపీలో అక్టోబర్ నుంచి కొత్త పెన్షన్ల పంపిణీ

### స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు



విజయవాడ,మహానాడు:

ఏడాది నుంచి అర్హత ఉండి పెన్షన్ అందని ప్రతీ ఒక్క లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అక్టోబర్ నుంచి కొత్త వారికి పెన్షన్ అందిస్తున్నట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు వెల్లడించారు. అర్హులు కొత్తగా పెన్షన్ ఎవరైనా పొందాలనుకునేవారు ఈ నెలలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వచ్చే వారం నుంచి సచివాలయాల్లో కొత్త పింఛన్లకు దరఖాస్తులు స్వీకరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు అనర్హులు అయివుండి పెన్షన్ పొందుతున్న వారిని గుర్తించి వారి పెన్షన్ ను రద్దు చేయటం జరుగుతుందని స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు.

## గేట్ల నిపుణులు కన్నయ్యనాయుడుకు

# రైతు సంఘాల ఘన స్వాగతం

విజయవాడ,మహానాడు:

ప్రకాశం బ్యారేజ్‌కి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 11 లక్షల ఫ్లడ్ రావటం దానిమీద ప్రకాశం బ్యారేజీ శాండ్ బోట్లు కొట్టుకు వచ్చి 69వ గేటు డ్యామేజ్ అవ్వడంతో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆదేశాల మేరకు ఇటీవల ప్రభుత్వ సలహా దారుగా నియమితులైన గేట్ల నిపుణులు, ఎన్.కన్నయ్య నాయుడు రాత్రి ఇండిగో విమానంలో విజయవాడ ఎయిర్పోర్ట్‌కు చేరుకున్నారు.

వారికి రాష్ట్ర సాగునీటి వినియోగదారు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణరావు విజయ డైరీ డైరెక్టర్, కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహ కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పామాయిల్ ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొబ్బా వీరరాఘవరావు తదితరులు కన్నయ్యనాయుడుకి ఎయిర్పోర్ట్‌లో దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.



ఈ సందర్భంగా కన్నయ్య నాయుడు మాట్లాడుతూ.. స్టాప్ లాగ్ గేట్‌తో ఎంతోమంది రైతులకు సహాయం చేశారని ప్రకాశం బ్యారేజ్ గేటు సమస్యను కూడా త్వరలోనే పరిష్కరించి 13 లక్షల ఎకరాల్లో ఉన్నటువంటి ఆయకట్టును కూడా కాపాడతారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జలవనరులశాఖ చీఫ్ ఇంజనీర్ తోట రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.









# వరదకు ఎదురీది..

- వరద ప్రాంతాల్లో మంత్రి సవిత పర్యటన
- బోటులో వెళ్లి బాధితులను ఒడ్డుకు చేర్చిన మంత్రి
- నడుం లోతు నీటిలో బాధితులకు పరామర్శ
- అన్ని విధాలా ఆదుకుంటామంటూ భరోసా
- చంద్రబాబు స్ఫూర్తితో బాధితులకు అండగా ఉందామంటూ వైద్య సిబ్బందికి, అంగన్వాడీలకు మంత్రి సవిత సూచన

అమరావతి,మహానాడు:

ఊళ్లకు ఊళ్లు మింగేసిన కృష్ణమ్మ ఉగ్రరూపంతో ఉప్పొంగుతోంది. గజ ఈతగాళ్ల సైతం కడలిలా ఎగిసి పడుతున్న కష్ణమ్మను చూసి నీరుగారిపోయారు. ఇవేవీ ఆమెను భయపట్టలేక పోయాయి... సీఎం చంద్రబాబు అప్పగించిన బాధ్యత... వరద ఉధృతిలో చిక్కుకున్న బాధితులను రక్షించాలనే ఆమె కర్తవ్యం ముందు ఉగ్ర కృష్ణమ్మ చిన్నబోయింది. కన్నీటి సంద్రంలో భవిష్యత్తు కొట్టుకుపోయిందని కన్నీరు మున్నీరవుతున్న ఆ బతుకుల్లో ఆమె మాటలు భరోసా నింపాయి.

భయం లేదు... మేమున్నామన్న ఆ భరోసా.. కృష్ణమ్మ కడలిలో చిక్కుకున్న బాధితులకు ఆపన్నహస్తమైంది... మహా మహులు సైతం వరద ఉధృతిని చూసి బెంబేలెత్తిపోయినా ఆమె వెరవలేదు. మొక్కవోని ధైర్యంతో... బోటు మీద వెళ్లి వరదలో చిక్కుకున్న వారినిని కృష్ణమ్మ ఒడ్డుకు చేర్చారు. ఇదీ పామర్రు, పెనమలూరులో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యుల ఎస్.సవిత పర్యటన దృశ్యాలు.

గతంలో ఎన్నడూ లేనంతగా కురిసిన భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతితో కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో కొన్ని ప్రాంతాలను కృష్ణమ్మ ముంచేసింది. గంటల వ్యవధిలో విజయవాడ, కృష్ణా నదీపరివాహక ప్రాంతాల్లో తాము కట్టుకున్న కలల సౌధాలు, భవనాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వేలాది మంది కృష్ణమ్మ వరద ఉధృతిలో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు రెండ్రోజుల నుంచి విజయవాడ కలెక్టరేట్ నుంచి సమీక్షలు నిర్వహిస్తూ...వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి దిశా నిర్దేశం చేస్తున్నారు.

పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి, బాధితులకు భోజనం, వసతి సౌకర్యం కల్పించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత పెనమలూరు, పామర్రు ప్రాంతాల్లోని వరద ప్రాంతాల్లో పర్యటించారు. రామలింగేశ్వర్ నగర్, తాడిగడపలో మున్సిపాల్టీలో వడ్డేరు కాలనీ, హెచ్పీ గ్యాస్ గోడౌన్ కాలనీ, మాదు తిరుపతిరావునగర్ తదితర ప్రాంతాల్లో నడుం లోతుల్లో నీటిలో పర్యటించారు.

వరద బాధితులకు బిస్కట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరద ఉధృతి పెరిగే ప్రమాదముందని తక్షణమే ఇళ్లు ఖాళీ చేయాలని కోరారు. ప్రభుత్వం పునరావాసా కేంద్రాలు ఏర్పాటు చేసింద, భోజన, వసతి సౌకర్యా లు కల్పించిందని, వరదలు తగ్గే వరకు అక్కడ ఉండాలని వరద బాధితులకు మంత్రి సవిత కోరారు.

### వరదకు ఎదురీది...
### వరద బాధితులకు ఒడ్డుకు చేర్చి...

కేవలం పర్యటనలు, ఓదార్పు మాటలతో సరిపెట్టకుండా మంత్రి సవిత రంగంలోకి దిగారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వరదలో చిక్కుకున్న బాధితులను రక్షించడానికి స్వయంగా బోటులో వెళ్లి ఒడ్డుకు చేర్చారు. తాడిగడపలో పర్యటన అనంతరం అక్కడి నుంచి పెనమలూరులోని వరద ప్రాంతాల్లో మంత్రి సవిత పర్యటించారు. మంత్రిని చూసిన గణపతినగర్, శ్రీనగర్ కాలనీలోని ప్రజలు రక్షించాలంటూ కేకలు వేశారు.

తొలుత శ్రీనగర్ కాలనీలో కాలనీ వాసులతో పాటు బాలింత, రెండు నెలల పసికందు కూడా వరద నీటిలో చిక్కు కున్నట్లు తెలిసిన మంత్రి సవిత... ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బందితో మాట్లాడారు. వారు ఏర్పాటు చేసిన బోటులో స్వయంగా మంత్రి సైతం శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. బోటులోనే ఇంటింటికీ వెళ్లి మంత్రి పాలు ప్యాకెట్లు అందజేశారు. చిన్నారులను, మహిళలను తాను ఎక్కిన బోటులోనే ఒడ్డుకు చేర్చారు.

అక్కడి నుంచి గణపతి నగర్ చేరుకున్న మంత్రి..అక్కడ కూడా ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బంది ఏర్పాటు చేసిన బోటులో వెళ్లి వరద బాధితులకు ఒడ్డుకు చేర్చారు. తిరుగు పయనంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కలిసి పెనమలూరులోని వరద ప్రాంతాల్లో భారీ పడవపై పర్యటించి, వరద బాధితులను పెద్ద సంఖ్యలో ఒడ్డుకు చేర్చారు.

### చంద్రబాబు ఉన్నారు భయమొద్దు...

వరద బాధితులను ఆదుకోడానికి సీఎం చంద్రబాబు నాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. పామర్రులోని వల్లూరుపాలెం, తొట్లవల్లూరు జెడ్పీ హైస్కూళ్లో ఏర్పాటు చేసిన పునరా వాసా కేంద్రాలను ఎమ్మెల్యే వర్ల కుమార రాజాతో కలిసి మంత్రి సందర్శించారు. కన్నీటి పర్యాంతమైన బాధితులను మంత్రి ఓదార్చారు. 'ఏం భయ పడాల్సిన అవసరంలేదని, సీఎం చంద్రబాబు మిమ్మల్ని ఆదుకోడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ముందు ప్రాణ నష్టం కలుగుకుండా చర్యలు తీసుకున్నా మని, రాబోయే రోజుల్లో ఆస్తి నష్టాలను అంచనా వేసి, నష్టపరిహారం కూడా చెల్లిస్తామని' మంత్రి తెలిపారు.

రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

పునరావాసా కేంద్రాల్లో రెండ్రో జులు సేద తీరాలని, సొంత గ్రామాలకు తప్పనిసరిగా తరలిస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కుమార రాజా మాట్లాడుతూ, మంత్ర సవితను చంద్రబాబు పంపారని, భయపడాల్సిన పనిలేదని అన్నారు. తాను కూడా 24 గంటలూ మీతోనే ఉంటానని, ఏ కష్టమొచ్చినా ఆదుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

### బాధితుల కోసం 24 గంటలూ పనిచేద్దాం...

పామర్రులోని వల్లూరుపాలెం, తొట్లవల్లూరు జెడ్పీ హైస్కూళ్లో ఏర్పాటు చేసిన పునరావాసా కేంద్రాలను పరిశీలించిన మంత్రి సవిత...అక్కడున్న వైద్య సిబ్బందితోనూ, అంగన్వాడీ కార్యకర్తలతోనూ మాట్లా డారు. బాధితులకు అండగా ఉండాల్సిన సమయం వచ్చిందన్నారు.

సీఎం చంద్రబాబు రెండు రోజుల నుంచి నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారన్నారు. వైద్య సిబ్బంది, అంగన్వాడీలు కూడా చంద్రబాబు బాటలో నడుస్తూ, వరద బాధితులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి కోరారు. మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ... బాధితుల్లో మనో ధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. వైద్య శిబిరాల్లో అందుబాటులో ఉంచిన మందులను పరిశీలించారు.

### రైతులకు అండగా ఉంటాం

అనంతరం తోట్లవల్లూరులో తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. వరద బాధితుల కోసం రేయిం బవళ్లు కృషి చేస్తున్నామన్నారు. పునరావాసా కేంద్రాలను ఏర్పాటు చేశామని, భోజనంతో పాటు వసతి సౌకర్యాలను ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేశామన్నారు. పునరావాసా కేంద్రాల్లో వైద్య శిబి రాలను ఏర్పాటు చేశామన్నారు.

వరదలు తగ్గగానే పంట నష్టాలతో ఆస్తి నష్టం లెక్కిస్తా మన్నారు.

బాధితులందరికీ న్యాయం చేయాలనే దృక్పథంతో సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారన్నారు. రైతులకు న్యాయం జరిగేలా పంట నష్టం వివరాలు అంచనా వేస్తామ న్నారు. మంత్రి పర్యటనలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఉన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 03, సెప్టెంబర్ 2024

# వరద సహాయక చర్యల్లో బిజీ బిజీగా గన్నవరం ఎమ్మెల్యే



గన్నవరం,మహానాడు:
విజయవాడ పట్నంతో పాటు గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలను వరద నీరు ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులు దగ్గర్నుంచి గమనించిన గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రంగంలో దిగి క్షణం తీరిక లేకుండా వరద సహాయక చర్యల్లో బిజీగా ఉన్నారు.

ఆదివారం ఉదయం నుంచి ఆయన నియోజకవర్గంలోని గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించి వరద బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇవ్వటంతోపాటు, బాధితులకు ఏలోటు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి బాధితులకు ఆహారం అందించాలని ఆదేశించారు. మరో వైపు టీడీపీ నాయకుల్ని, కార్యకర్తలను సహాయక చర్యల్లో పలుపంచుకోవాలని పిలుపు నివ్వటంతో టీడీపీ శ్రేణులు రంగంలోకి దిగి సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

ఇదిలా ఉండగా వరద ఉధృతి పెరగటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పడవలను ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రప్పించారు. ట్రాక్టర్, జెసిబిలపై లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు తాగునీరు ఆహారం అందజేశారు.

ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం తోపాటు మైలవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో మంత్రి కొల్లు రవీంద్ర,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమాలతో కలిసి పర్యటించి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ వరద బాధితులకు అందించాలని కోరారు.

అనంతరం చంద్రబాబు వెంట వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి, సియం సమీక్షలో పాల్గొని నియోజకవర్గం లోని వరద నష్టం పై సీఎంకు ప్రాథమిక సమాచారం ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలంలోని గ్రామాలకు అదనంగా పడవలను విపత్తు సహాయక దళాలను పంపించాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు విజయవాడ రూరల్ మండల గ్రామాలకు ఎన్. డి. ఆర్.ఎఫ్ దళాలను పంపించి వరద బాధితులకు సాయం అందించారు.

సోమవారం ఉదయం నుండి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, దేవినేని ఉమా తోకలసి జేసిబిపై తిరుగుతూ వరద బాధితులకు స్వయంగా ఆహారం, తాగునీరు అందచేశారు. వరద బాధితులకు ఆహారం సరఫరా చేయాలన్న ముఖ్యమంత్రి సూచన మేరకు వెంటనే స్పందించి న యార్లగడ్డ వెంకట్రావ్ కానూరులోని తన యార్లగడ్డ గ్రాండియర్ కళ్యాణ మండపంలో సరుకులు, కూరగాయలు తెప్పించి, అందుబాటులో వంటమేస్త్రిలు లేకపోవటంతో హుటాహుటిన వేరే గ్రామాల నుండి వంటవారిని పిలిపించి వరద బాధితులకు ఆహారం తయారు చేయించారు.

సోమవారం వేకువ జాము నుంచి తాము తయారు చేసిన ఆహారాన్ని బాధితులకు అందచేశారు. సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు యార్లగడ్డ అనుచరులు ఆహారం సరఫరా చేస్తూనే వున్నారు. ఆదివారం ఉదయం నుండి సోమవారం సాయంత్రం వరకు యార్లగడ్డ ఆయన అనుచరులు అలుపెరుగక వరద బాధితుల సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

# చంటి ముదిరాజ్‌కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా

హైదరాబాద్,మహానాడు:
రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు మరియు సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎచంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషించి గౌరవప్రదంగా




ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.

# ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం అందిస్తాం

- గత మూడు రోజులుగా భారీ నుండి అతి భారీ వర్షలాతో నష్టం జరిగింది
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రజలు అందరు ధైర్యంగా ఉండాలి
- ధ్వంసయిన రోడ్లకు త్వరలోనే మరమ్మతులు
- రాష్ట్ర ఆర్ & బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మోతే,మహానాడు:
కోదాడ నియోజకవర్గం మోతే మండలం నామవరం లోని పి యస్ ఆర్ పంక్షన్ హాల్ నంద్ కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గంలో కురిచిన వర్షాల వల్ల జరిగిన నష్టం పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఆర్ & బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నీటి పారుదల & పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల జిల్లాలో నడిగూడెం మండలం కాగిత రామ చంద్రపురం వద్ద NSP ఎడమ కాల్వకు గండి పడిందని అక్కడ 300 ఎకరాలలో పంట నష్టం జరిగిందని, కాల్వ గండికి వారం రోజులో మరమ్మతులు చేపిస్తామని తెలిపారు.

జిల్లాలో ఇద్దరు మరణించారని, 7 ఇల్లులు పూర్తిగా కూలిపోయాయని 27 ఇల్లులు పార్షికంగా దెబ్బ తిన్నాయని,7 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని,7 పశువులు మరణించాయని, 20000 ఎకరాలలో పంటకు నష్టం జరిగిందని, 14 చెరువులు తెగినాయని,11 రోడ్లు ధ్వంసం అయినయని శాశ్వత మరమ్మాత్తుల కోసం 22 కోట్లు అవసరం అవుతాయని,750 కరెంట్ స్తంబాలు పడిపోయాయని ,150 ట్రాన్స్ ఫార్మర్స్ దెబ్బ తినాయని మంత్రి ప్రాథమిక నివేదిక అందించారు.నష్ట పోయిన ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం అందజేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

తదుపరి రాష్ట్ర ఆర్ & బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో వర్షాలు ఇలా పడటం దురదృష్ట కరం అని ద్వంసం అయిన రోడ్ల పై వెంటనే నివేదిక అందించిన వెంటనే మరమ్మతులు చేపడటం అని ప్రజలు



ధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు.

కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీ, రూరల్ మండలం పరిధిలో చాలా నష్టం జరిగిందని, పలు చెరువుల కట్టలు తెగినాయని రోడ్లు ద్వంసం అయినాయని రైతుల ఇళ్లలో ఉన్న ధాన్యం అంత తడిచాయని వారి కోసం రేషన్ షాపుల ద్వారా బియ్యం అందించాలని, పెర్టిలైజర్ దుకాణాలలో ఎరువుల బస్తాలు తడిచాయని వారికోసం లోన్స్ ఇప్పించాలని, కోదాడ మున్సిపాల్టికి నిధులు లేవని ప్రత్యేక నిధులు ఇప్పించాలని ముఖ్యమంత్రి ని కోరినారు.

తుంగతుర్తి శాసన సభ్యులు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవాటానికి వచ్చిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలిపారు. తెగిన చెరువులకి మరమ్మతులు చేపట్టి రైతంగాన్ని ఆదుకోవాలని కోరారు.

ఈ సమావేశం లో నల్గొండ ఎంపి రఘు వీర్ రెడ్డి,ఎస్ పి సన్ ప్రీత్ సింగ్,ప్రభుత్వ సలహా దారులు వెంరెడ్డి నరేందర్ రెడ్డి, పర్యాటక సంస్థ చైర్మన్ రమేష్ రెడ్డి,ఇరిగేషన్ ఎస్ ఈ రమేష్ బాబు,అదనపు ఎస్ పి నాగేశ్వరరావు, ఆర్ డి ఓ వేణు మాధవ్, జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

# సమన్వయంతో భారీ నష్ట నివారణ

ఏలూరు, సెప్టెంబర్, 2,మహానాడు:
మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమన్వయంతో తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలతో జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా నివారించగలిగాం.

వర్షాలు ప్రారంభమై, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి భారీ వర్షాల కారణంగా నష్టం వాటిల్లకుండా తీసుకోవలసిన చర్యలపై ముందుగానే దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి కొలుసు పార్థసారథి తో, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విలతో జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు టెలిఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

ఎట్టిపరిస్థితుల్లోనూ ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగుండా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకుని అమలు చేయాలన్న ముఖ్యమంత్రి సూచనలతో మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు నియోజకవర్గంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి అర్ధరాత్రి రెండు గంటల వరకు కూడా ప్రజలను పునరావాస కేంద్రాలకు దగ్గరుండి తరలించారు.

అదే విధంగా జిల్లాలోని ఎమ్మెల్యేలు వారి పరిధిలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లాలోని భారీ వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే సమస్యాత్మక



ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

నూజివీడు నియోజకవర్గంలోని పెద్ద చెరువుకు గండి పడడంతో నూజివీడు పట్టణం, నూజివీడు, అగిరిపల్లి మండలాల్లోని పలు గ్రామాలు జలమయమయ్యాయి. మంత్రి పార్థసారథి జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందు జాగ్రత్త చర్యగా సిద్ధం చేయడంతో, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముంపు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి వీలు కలిగింది. చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తే ఎంతటి వైపరీత్యాలనైనా ధీటుగా ఎదుర్కోగలమని మంత్రి పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విల నేతృత్వంలో జిల్లా అధికారులు నిరూపించారు.

# మరో 11 జిల్లాలకు భారీ వర్ష సూచన

- ముందస్తు చర్యలపై ఆ 11 జిల్లాల కలెక్టర్లు, ఎస్.పీలతో సి.ఎస్. టెలీకాన్ఫరెన్స్

హైదరాబాద్,మహానాడు:
రేపు కూడా రాష్ట్రంలోని దాదాపు 11 జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.


రానున్న 24 గంటలలో భారీ వర్షాలు కురిసే హెచ్చరికలున్న 11 జిల్లాలైన ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కొమరం భీం ఆసిఫాబాద్, మెదక్,మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపెల్లి, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్.పీ లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల్లో వరదల పరిస్థితి, పునరావాస, సహాయక చర్యలను సమీక్షించారు.

డీజీపీ జితేందర్, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందర్ కుమార్, ఫైర్ సర్వీసుల డీజీ నాగి రెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ కూడా ఈ టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, భారీ వర్షాలు కురిసే అవకాశమున్న ఈ జిల్లాల కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని ఏవిధమైన ఆస్తి, ప్రాణ నష్టం కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే గత నాలుగైదు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున, రానున్న భారీ వర్షాల వలన పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశముందని పోలీసు తదితర శాఖల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

స్థానిక పరిస్థితుల దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విషయం జిల్లా కలెక్టర్లే నిర్ణయించుకోవాలన్నారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్లు ప్రాంతాల ప్రజలను సరక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్ ను ఆదేశించారు. నిర్మల్ కు 31 సభ్యులు, నాలుగు బొట్లు ఉన్న NDRF బృందాన్ని పంపుతున్నామని తెలిపారు.

SRSP ప్రాజెక్ట్ నుండి ప్రస్తుతం 20000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని, ఈ నీటి పరిమాణం ఎక్కువైతే



నేడే పరీవాహక ప్రాంతాల్లో తగు ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని తెలియచేసారు.

మహారాష్ట్ర పరీవాహక ప్రాంతం నుండి వచ్చే నీటి పరిమాణాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకొని తగు జాగ్రత్తలు చేపట్టేందుకు మహారాష్ట్ర అధికారులతో కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు.

కల్వర్టులు, వాగుల వద్ద సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ ల అధికారులతో జాయింట్ టీమ్ లను ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని అన్నారు. హైదారాబాద్ నుండి ఏవిధమైన సహాయ సహకారాలు కావాలన్న తమను సంప్రదించాలని కలెక్టర్లను కోరారు. జిల్లా కలెక్టరేట్ లలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లు 24/7 పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, రేపటి వరకు భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో ఎస్.పీ లు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి క్రేన్ లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపామన్నారు.

# సహాయక చర్యల్లో వ్యవసాయ అనుబంధ శాఖలు

- మంత్రి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 175 వెటర్నరీ అంబులెన్స్‌లతో పశువుల వైద్యం, జంతు వైద్య శిబిరాల ద్వారా వైద్య సేవలు
- 163 బోట్లతో 187 మంది మత్స్యకారులు సహాయక చర్యలు
- కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో రైతులను అప్రమత్తం చేసిన వ్యవసాయ శాఖ
- వ్యవసాయ, పశుసంవర్థక, మత్స్య శాఖల అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షలు
- ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన

విజయవాడ,మహానాడు:
భారీ వర్షాలు, పొంగుతున్న వాగులు, కాలువల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడిన పరిస్థితిపై రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వివిధ శాఖల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షలు నిర్వహించారు.

వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని, కృష్ణా నదిలోకి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలకు రైతులెవరూ వెళ్లవద్దని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో పంట నష్టం అధికంగా ఉన్నట్లు వ్యవసాయ అధికారులు మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకొచ్చారు. ప్రాణ హాని లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, నదీ పరివాహక ప్రాంతాల్లో, లంక గ్రామాల్లో ఉన్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఉండి రైతులకు సూచనలు ఇస్తూ పూర్తి స్థాయిలో పంట నష్టం అంచనా వేయాలని మంత్రి ఆదేశించారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటన

విజయవాడ అజిత్ సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం మధ్యాహ్నం పర్యటించిన మంత్రి అచ్చెన్నాయుడు వాస్తవ పరిస్థితులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటిలోకి దిగి బాధితుల వద్దకు వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలందరికీ ఆహార పదార్థాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

సోమవారం సాయంత్రం సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాల్లో మరొక మారు వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. వరద నీటిలోకి దిగి సహాయక చర్యల తీరు పరిశీలించి అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాల్లో ఆహార




పంపిణీ సక్రమంగా చేపట్టాలని, ముంపు ప్రాంతాల్లో ఉండి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశించారు.

### అప్రమత్తంగా పశుసంవర్ధక, మత్స్య శాఖలు

మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలతో పశు సంవర్ధక శాఖ రాష్ట్ర వ్యాప్తంగా 175 వెటర్నరీ అంబులెన్స్ లతో వరద ఉధృతికి ఇబ్బందులు పడుతున్న పశువులకు వైద్యం చేయడంతో పాటు వరద ముంపు ప్రాంతాల్లో జంతు వైద్య శిబిరాల ద్వారా పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు.

మత్స్య శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించడంతో పాటు వరద ముంపు ప్రాంతాల్లో 163 బోట్లతో 187 మంది మత్స్యకారులు సహాయక చర్యలు చేపట్టారు.

### పశువుల గల్లంతు విచారకరం

గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం రాయపూడి పెదలంకలో వరద ప్రవాహానికి 200 పాడి గేదెలు కొట్టుకుపోయిన దుర్ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల భారీ వర్షాలు, వరదల వల్ల 16 పశువులు, 64 గొర్రెలు, మేకలు, 34,500 కోళ్లు మృతి చెందాయని అధికారులు తెలిపారు.

వరద ప్రవాహం పెరుగుతున్న ప్రాంతాల్లో నివాసాల నుంచి ఎవరూ బయటకు రావద్దని మంత్రి అచ్చెన్నాయుడు ప్రజలను కోరారు. వరద ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉన్న ప్రాంతాల నుంచి రైతులు, పశువులను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 03, సెప్టెంబర్ 2024

# యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు

- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విజయవాడ,మహానాడు:

చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వర్షాలు కురియడంతో సింగ్ నగర్ ప్రాంతంలో వరద ఉధృతి పెరిగింది. 100, 200 ఏళ్ళ చరిత్ర చూసినా ఇంత భారీగా వర్షం.. అదే విధంగా విజయవాడలో వరద ప్రభావం లేదని తెలుస్తోంది. 2009 కంటే ఇప్పుడు భారీగా వర్షాలు కురిసాయి. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఇంత పెద్దస్థాయిలో వరద వస్తుందని ఊహించలేదు.

తెలంగాణ ప్రాంతంలో ఎగువన కురిసిన వర్షాలకు స్థానికంగా వర్షాలు తోడవడంతో ఈ పరిస్థితి ఎదురైంది. ముఖ్యమంత్రి దార్శనికత, ముందుచూపు వల్ల ఆపదలో ఉన్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టేందుకు వీలైంది.

అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా కష్టాల్లో ఉన్న ప్రజలకు సాయం అందించడంలో మొత్తం అధికార యంత్రాంగాన్ని సర్వసన్నద్ధం చేశారు. రెవెన్యూ, పోలీస్, పురపాలక.. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముంపు ప్రభావిత బాధితులకు సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది.

మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ బాబు.. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ బాధితులకు సహాయం అందించే చర్యలు సరైన విధంగా జరిగేలా చూస్తున్నారు. డివిజన్ల స్థాయిలో, వార్డు సచివాలయ స్థాయిలో మంత్రులకు ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించి వివిధ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బాధితులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నాం.

గత ప్రభుత్వం కాలువలు, డ్రైన్లను సరైన మరమ్మతులు చేయకుండా గాలికి వదిలేయడంతో వరద ప్రవాహం సరిగా లేకపోవడం వల్ల ఈ దుస్థితి ఎదురయింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను, బోట్లను రంగంలోకి దిగేలా చేశారు.

ముందుగా ప్రజలకు అత్యవసరమైన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి అహర్నిశలు కృషి చేస్తున్నాయి. స్థానికంగా ఆహార ప్యాకెట్లను సిద్ధం చేయడంతో పాటు పక్క జిల్లాలనుంచి కూడా ఆహారం సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. సిద్ధం



చేస్తున్న ఆహార ప్యాకెట్లను మంచినీరు, బిస్కెట్లు తదితరాలను బాధితులకు చేరవేసేందుకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది.

సహాయక చర్యలు పూర్తిస్థాయిలో సజావుగా సాగేందుకు వీలుగా నిధులు కొరత అనే మాట లేకుండా ఏర్పాట్లు చేయమని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకు తగ్గట్లు ఏర్పాటు చేశాం.బాధితులకు సహాయ సహకారాలు అందించడంలో మీడియా కూడా భాగస్వామ్యం కావాలని.. ప్రభుత్వం దృష్టికి మీడియా తీసుకువచ్చే అంశాలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

బాధితులకు సహాయ సహకారాలు అందించడం, మనోధైర్యం కల్పించడం అనేది అందరి సమష్టి బాధ్యత. ముఖ్యమంత్రి చొరవతో ఆయనతోపాటు మొత్తం అధికార యంత్రాంగం కలెక్టర్ కార్యాలయంలో ఉండి పరిస్థితిని సమీక్షిస్తూ సహాయక చర్యలు చేపట్టడం జరుగుతోంది. క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గ నిర్దేశం చేస్తూ సహాయక చర్యలు సాఫీగా సాగేలా చూస్తున్నాం.

# సీఎం స్వయంగా కష్టాలు తెలుసుకోవడం భేష్

- ఆంధ్రప్రదేశ్‌కు రూ.5 వేల కోట్లు ఇవ్వాలి
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

విజయవాడ,మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే 5000 కోట్లు మంజూరు చేయాలి.ఏపీలో వరద నష్టం తీవ్రత ఎక్కువగా వుంది. ప్రకృతి విపత్తుతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గత రెండు రోజులుగా కురిసిన కుండపోత వర్షాలు కారణంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏపీ లో నష్టం జరిగింది. ప్రజలు కష్టాల్లో, తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు.

రైతులు పంటలను కోల్పోయి నష్టపోయారు. వారిని ఆదుకోవాలి. ప్రధానంగా విజయవాడ గుంటూరు గోదావరి జిల్లాలో వరద నష్టం దుఃఖాన్ని మిగిల్చింది. వందలాది కాలనీలు జలవాసాలుగా మారింది. అనేక జిల్లాలు జల దిగ్బంధంలో ఉన్నాయి.వరదల వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారు. సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

కొందరు దుర్మరణం చెందారు. చాలా ప్రాంతాల్లో ప్రజలకు తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. వరద బీభత్సానికి రోడ్లు పాడై పోయాయి. ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం



వెంటనే స్పందించాలి. రూ. 5 వేల కోట్లు సాయం అందించాలి.

వరద విపత్తును ఎదుర్కోవడంలో, సహాయక చర్యలు చేపట్టడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపిన చొరవ భేష్. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార యంత్రాంగం బాధితుల్ని స్వయంగా కలిసి, కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్న తీరు ప్రశంసనీయం.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిథిగా తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు
- వన మహోత్సవంలో పాల్గొన్న జనసేన,టీడీపీ నాయకులు
- 4,000 మందికి అన్న సమారాధన

విశాఖపట్నం,మహానాడు:

సెప్టెంబర్ 2, మద్దిలపాలెం కళాభారతి జంక్షన్లో సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పవన్ అభిమానులు జనసేన జెండా ఎగురవేసి జై జనసేన అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఆదర్శంగా నిలిచిపోతారని కొనియాడారు. కూటమి కలయికతో జనసేన, బీజేపీ, టీడీపీ విజయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

పవన్ పుట్టినరోజు వేడుకల్లో పెద్ద ఎత్తున పవన్ అభిమానులు జనసేన పార్టీ వీర సైనికులు వీర మహిళలు వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ సంరక్షణకు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ ప్రాంతంలో మొక్కలు



నాటారు. పర్యావరణానికి రక్షణ కల్పించే విధంగా నేరేడు, అశోక, వేప వంటి మొక్కలను నాటారు.

మద్దిలపాలెం కళాభారతి జంక్షన్లో సుమారు 4,000 మందికి అన్న సమారాధన చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి ప్రజలకు భోజనం వడ్డించారు. ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం 22 వార్డు ప్రెసిడెంట్ బొట్ట రమణ వార్డు సభ్యులు మరియు జనసేన 22 వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వార్డు ప్రెసిడెంట్ పోతిన ప్రసాద్ సభ్యులు జన సైనికులు వీర మహిళలు అభిమానులు పవన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

- లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం
- బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్
- రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె,మహానాడు:

విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించరాని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణామాలు



ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఈ సందర్భంగా లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి ప్రభుత్వం తరఫున, తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.

విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 01,వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ దృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్త ను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రాజకీయంగా సోషల్ మీడియాలో బతికేస్తున్న కేటీఆర్, హరీష్

- ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థ రహితం
- బిఆర్ఎస్ పాలకుల మాదిరిగా గడీల్లో పడుకోలేదు ప్రజల మధ్యన ఉండి సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నాం
- ప్రభుత్వం హై అలర్ట్‌గా ఉన్నందునే స్వల్ప ప్రాణ నష్టం కూడా జరగలేదు
- అర్ధరాత్రి కూడా పనిచేస్తూ విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూస్తున్న సిబ్బందికి అభినందనలు
- జంట నగరాల్లో వరద విపత్తును ఎదుర్కోవడానికి హైడ్రాను సిద్ధం చేశాం
- బిఆర్ఎస్ పాలనలో కొద్దిపాటి వర్షానికి హైదరాబాద్ మునిగిపోయింది
- నిరాశ్రయులకు తక్షణమే నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తాం.
- వరద ఉధృతి తగ్గిన తర్వాత నష్టం అంచనా వేయించి ఆదుకుంటాం.
- సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య ఆరోగ్యశాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నది
- ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

ఖమ్మం,మహానాడు:

ప్రతిపక్షాలు ప్రజా ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు పనికి మాలినవని వాళ్లు చేసిన పాపాలపై నిలదీస్తారన్న భయంతో ప్రజల్లోకి వచ్చే ధైర్యం లేక ట్విట్టర్ ఫేస్బుక్ వాట్సప్ సోషల్ మీడియాలో కేటీఆర్ హరీష్ రావు రాజకీయంగా బతికేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు.

అనుకోని విధంగా వచ్చిన ఈ విపత్తును ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ గా ఉన్నందునే రాష్ట్రంలో ఎక్కడ స్వల్ప ప్రాణనష్టం కూడా జరగలేదని వెల్లడించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు పని లేకుండా ఉన్నారని వారు చేస్తున్న విమర్శలు ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. గత బిఆర్ఎస్ పాలకుల మాదిరిగా ప్రజా ప్రభుత్వంలో ఉన్న మంత్రులు గడిల్లో పడుకోలేదని, ప్రజల మధ్యన ఉండి సహాయక చర్యలు చేశామన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు అందరూ ప్రజల మధ్యన ఉండి ప్రతిక్షణం పర్యవేక్షిస్తూ



ప్రజలకు సహాయక చర్యలు చేపట్టడం వల్లనే భారీగా వచ్చిన ఈ విపత్తులను అధిగమించామన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కొద్దిపాటి వర్షం పడితే జంట నగరాలు మునిగి పోయినవని.

కానీ ఇంత పెద్ద విపత్తు వచ్చిన హైదరాబాదు నేడు సురక్షితంగా ఉన్నదంటే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఫలితమే అన్నారు. చెరువుల ఆక్రమణలు తొలగిస్తూ వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్న హైడ్రా ప్రస్తుతం ఈ విపత్తును ఎదుర్కోవడానికి రెడీగా ఉందన్నారు. ఇప్పటికే రెస్క్యూ ఆపరేషన్ టీంలను రంగంలోకి దింపిందన్నారు. ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కోవడానికి హైడ్రా సిద్ధంగా ఉందని చెప్పారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చూడడానికి సిబ్బంది ఉరుములు మెరుపులు మధ్యన పిడుగులు పడుతున్న ప్రాణాలను సైతం లెక్కచేయకుండా

అర్ధరాత్రులు రోడ్లపైనే ఉండి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేస్తూ సేవలు అందించిన విషయం ప్రతిపక్షాలకు కనబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగ ధర్మం కాకుండా సామాజిక ధర్మాన్ని పాటిస్తూ అర్ధరాత్రులు సైతం విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

## నిరాశ్రయులకు తక్షణమే నిత్యావసర సరుకులు పంపిణీ

భారీ వర్షాలు కురవడం వల్ల పొంగి పొర్లిన వరదల వల్ల నిరాశ్రయులైన వారికి తక్షణమే నిత్యవసర సరుకులను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే పునరావస కేంద్రాలకు తరలించిన ప్రజలకు భోజన వసతితో పాటు వారికి మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ యంత్రాంగం అందించిందన్నారు.వరదలు తగ్గిన తర్వాత నష్టం అంచనా వేయించి ప్రభుత్వం బాధితులను ఆదుకుంటుందని చెప్పారు.

వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఖమ్మంలో మున్నేరు ఉప్పొంగడంతో కొంతమేర నష్టం జరిగిందన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి

- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- మంజీరా బ్యారేజ్‌ను సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్, మహానాడు:

సంగారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణ ఆస్తి నష్టం కాకుండా అధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.



సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,మాజీ ఎమ్మెల్యే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లతో కలిసి సంగారెడ్డి మండలంలోని మంజీరా బ్యారేజ్‌ను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లాలోని ఆందోల్, న్యాల్కల్ , బొల్లారం తదితర మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున ఆయా ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించినట్లు తెలిపారు.

సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజ్ పూర్తి నీటి సామర్థ్యం ఒకటిన్నర టీఎంసీలు కాగా బ్యారేజ్ పూర్తిగా నిండడంతో ఒక గేటు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో 2300 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 3100 క్యూసెక్కులు నీటిని కిందికి వదులుతున్నట్లు మంత్రి తెలిపారు.

దీంతో మంజీరా తీరా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలలో సహాయక చర్యలు చేపట్టడానికి జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

విద్యుత్ శాఖకు సంబంధించి ప్రత్యేకంగా సంగారెడ్డిలోని ఎస్ఈ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులు కుంటలు వాగులలో భారీగా వరద నీరు వస్తున్నడంతో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తమై అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

చెరువులో వాగులు వంకల వైపు ప్రజల వెళ్లకుండా చూడాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల అవసరమైతే బారికేడ్ లు ఏర్పాటు చేసి ప్రజలు , వాహనాలు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

48 గంటల్లో కూడా భారీ వర్షాలు జిల్లాలో పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని జిల్లాలో ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.నీట మునిగిన పంట పొలాలకు, వర్షాల వల్ల కూలిన ఇండ్లకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.

6

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 03, సెప్టెంబర్ 2024

# వరదల్లోనూ బురద రాజకీయాలేనా?

- జనం చస్తున్నా పాపం అనిపించడం లేదా?
- కేసీఆర్ ఫాం హౌజ్‌లో, కేటీఆర్ అమెరికాలో జల్సాలు
- బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మంత్రి సీతక్క సీరియస్



**హైదరాబాద్,మహానాడు:**

జనం చస్తున్నా పాపం అనిపించడం లేదా? వరదల్లోనూ బురద రాజకీయాలేనా? ప్రజలు కష్టాల్లో... కేసీఆర్ ఫాం హౌజ్‌లో, కేటీఆర్ అమెరికాలో జల్సాలు. కష్టకాలంలో చేయూతనివ్వాల్సింది పోయి కేటీఆర్, హరీష్ రావులు రాజకీయాలు చేస్తున్నారు. క్షేత్రంలో ఉండి ప్రజల కష్టాలను తెలుసుకోలేని, సర్కారు సహాయ చర్యలను చూడలేని కబోదులు బీఆర్ఎస్ నేతలు.

గడిచిన 48 గంటల నుండి ప్రభుత్వం కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి నుండి అత్యవసర సమీక్షలు నిర్వహించారు. జిల్లాల్లో మంత్రులతో, కలెక్టర్లతో క్షేత్ర స్థాయిలో అధికారులతో మాట్లాడి అప్రమత్తం చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఓదార్చేందుకు 48 గంటలు క్షేత్రంలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు. వరదల్లో మరణించిన కుటుంబాలకు ధైర్యం కల్పించారు.

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల వరద ప్రాంతాల్లో సీఎం పర్యటన భరోసానిస్తోంది.

రూ.5 లక్షల తక్షణ సహాయం ప్రకటిస్తే... బీఆర్ఎస్ నేతలు వరదల్లో బురద రాజకీయం చేస్తున్నారు. ప్రజల కష్టాలు నష్టాలు వాటి విలువలు కేసీఆర్ కుటుంబానికి తెలియదు. అధికారంలో ఉన్నప్పుడు వానలు, వరదలపై తక్షణ సమీక్షలు చేసారా? కనీసం బాదితులను ఓదార్చారా?

కొండగట్టులో 63 మంది బస్సు ప్రమాదంలో చనిపోతే కనీసం సంతాపం లేదు. రైతులు చనిపోతే పైసా పరిహారం ఇవ్వలేదు. నిరుద్యోగ అభ్యర్థులు చనిపోతే కనీసం ఓదార్పు లేదు...ఇప్పుడెమో శవరాజకీయాలు.వరదల్లోనూ కెసిఆర్, కేటీఆర్, హరీష్‌రావు తమ నైజాన్ని బయట పెట్టుకుంటున్నారు.

కెటిఆర్ కేవలం సోషల్ మీడియాలో పోస్టలు పెట్టి పబ్బం గడుపుతున్నారు. రోజూ ట్విట్టర్‌లో పోస్టలు పెట్టి బురద చల్లుతున్నారు. కోటలు దాటే మాటలు చేతగాని పనులలో కేసీఆర్, కేటీఆర్ సిద్ధహస్తులు.

వరదల్లో మృతి చెందిన వారికి రూ.5లక్షలు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో రూ.4 లక్షలకు అదనంగా మరో లక్ష కలిపి ఐదు లక్షలు ఇస్తున్నాం. అధికారంలో ఉన్నప్పుడు ఇదే వరద బాదితులకు రూ.25 లక్షలు ఎందుకివ్వలేదు? పదేండ్లు అధికారంలో ఉండి పైసా పరిహారం ఇవ్వని నేతలు, ఏ మొహం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారు?

హైదరాబాద్ లో నీట మునిగిన కుటుంబాలకు పది వేలు ఇస్తానని బిఆర్ఎస్ లీడర్లే పంచుకుతినలేదా? తెలంగాణ సొమ్మును పొరుగు రాష్ట్రాలలో పప్పు బెల్లంల్లా పంచిన కేసీఆర్ సర్కారు తెలంగాణ రైతులకు, వరద బాధితులకు ఎందుకు ఇవ్వలేదు? రాష్ట్రంలో ఇంత విపత్తు సంభవిస్తే ఏ ఒక్క బిఆర్ఎస్ కీలక నేత క్షేత్రంలో లేరు. కానీ మానవీయ విలువలకు తిలోదకాలిచ్చి శవ రాజకీయాలు చేయడం వారే దిట్ట. సోషల్ మీడియా రాజకీయాల పైనే బతకడం మాని, ఇప్పటికే క్షేత్ర స్థాయిలో తిరగండి. లేక పోతే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు.

# వరదల విపత్తుపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష

- సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం,మహానాడు:**

వరద విపత్తుల వల్ల నష్టపోయిన ప్రజలు ఆందోళన చెందవద్దు మనది ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం మర్చిపోయినా గత పాలకులు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసే విధంగా విమర్శించడం తగదు.

ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రి మండలి సభ్యులందరూ రెండు రోజులుగా రోడ్లమీద ఉండి సహాయక చర్యలు చేపట్టడం వల్లే ఇంత పెద్ద విపత్తును అధిగమించాం.

భారీ వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్టుగా ఉండటం వల్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లను ముందస్తు అప్రమత్తం చేయడం వల్ల ఇంత పెద్ద ఉపద్రవం వచ్చినప్పటికీ పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాం.

రెండు రోజులుగా పరిస్థితి ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ హైదరాబాద్ కేంద్రంగా ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో ఉన్న మంత్రులకు సూచనలు సలహాలు ఇస్తూ అధికారులకు ఆదేశాలు ఇస్తూ పర్యవేక్షణ చేయడం వల్ల పెద్ద ఎత్తున నష్టం జరగకుండా నివారణ చర్యలు తీసుకోవడం జరిగింది.

రాష్ట్రంలో సంభవించిన ఈ విపత్తు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి మోదీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల కోసం తపించే ప్రజా ప్రభుత్వం ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన తర్వాత తాత్కాలిక ఉపశమనం కలిగించేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేశాం.

నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు పంపిణీ, వరద



నీటితో మునిగిన ఇండ్లకు 10 వేల నగదు ఇస్తాం. వరదలు తగ్గిన తర్వాత నష్టం అంచనా వేయాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశాం.. అధికారుల నివేదిక రాగానే పరిహారం ఇచ్చి సంబంధిత బాధితులను ప్రభుత్వ ఆదుకుంటుంది.

చెట్లు కూలి విద్యుత్‌వైర్లు తెగి, సబ్ స్టేషన్‌లు నీటమునిగి, విద్యుత్ స్తంభాలు విరిగి ప్రజలు చీకట్లో ఉండకూడదని విద్యుత్ అంతరాయం లేకుండా ప్రాణాలను పణంగా పెట్టి అర్ధరాత్రులు కూడా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి వెలుగుల పంచిన సిబ్బందికి అభినందనలు. ఖమ్మంలో మున్నేరు ఇంత పెద్ద ఉప్పొంగడం నాకు ఊహ తెలిసినప్పటి నుంచి చూడలేదు. వరదల వల్ల మధిర నియోజకవర్గంలో రాకపోకలు బంద్ అయిన దుష్టాంతం కొన్ని దశాబ్దాలుగా చూడలేదు.

ఊహించని విధంగా భారీగా వర్షాలు కురిసాయి. ఈ ఉపద్రవం వల్ల మున్నేరు ఉప్పొంగడం వల్ల నిన్న ఖమ్మంలో 9 మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు విశాఖపట్నం నెవల్ బేస్ డిఫెన్స్ అధికారులతో మాట్లాడి హెలికాప్టర్ తెప్పించడానికి ప్రయత్నించినప్పటికీ వాతావరణం అనుకూలించక ఓపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారిని రక్షించుకున్నాం.

## హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ రేసర్

# అఖిల్ అలీభాయ్‌కు ట్రోఫీ

- ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ రెండో రౌండ్‌లో విజయం
- చెన్నైలో విజయవంతంగా ముగిసిన నైట్ రేస్

**చెన్నై, సెప్టెంబర్2,మహానాడు:**

భారత్‌లో తొలిసారి నిర్వహించిన ఫార్ములా నైట్ రేసింగ్‌లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ రేసర్ అఖిల్ అలీభాయ్ సత్తా చాటాడు. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2024 ఎడిషన్‌లో భాగంగా జరిగిన ఫార్ములా -4 ఇండియన్ చాంపియన్‌షిప్ రెండో రేసులో అఖిల్ విజేతగా నిలిచాడు.

చెన్నైలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ సర్క్యూట్‌లో ఆదివారం రాత్రి జరిగిన ఈ రేసును దక్షిణాఫ్రికాకు చెందిన



అఖిల్ అందరికంటే ముందుంగా 30 నిమిషాల 0.3.445 సెకన్లతో అగ్రస్థానంతో పూర్తి చేశాడు. తన కారులో సమస్యల కారణంగా తొలి రేస్‌ను కోల్పోయిన అలీభాయ్ రెండో రేసులో మాత్రం అద్భుత ప్రదర్శన చేశాడు. నాలుగో స్థానం నుంచి పోటీని ఆరంభించిన అతను అద్భుతమైన నైపుణ్యం, మెరుపు వేగంతో దూసుకెళ్లి విజేతగా నిలిచాడు.

అహ్మదాబాద్ అపెక్స్ రేసర్స్ జట్టుకు చెందిన దివీ నందన్ (30:03.704 సె) రెండో స్థానం, బెంగళూరు స్పీడ్‌స్టర్స్ రేసర్ జేడెన్ పేట్రియాట్ (30:04.413సె) మూడో స్థానంలో నిలిచారు.

మరోవైపు ఇండియన్ రేసింగ్ రెండో రౌండ్ లో స్పీడ్ డెమన్స్ ఢిల్లీ జట్టు రేసర్ అల్వారో పరాంటే, గోవా ఏసెస్ జేకే రేసింగ్ డ్రైవర్ రౌల్ హైమాన్ అగ్రస్థానం సాధించారు. ఈ పోటీలకు హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ యజమాని అక్కినేని నాగచైతన్య, బెంగాల్ టైగర్స్ జట్టు యజమాని, దిగ్గజ క్రికెటర్ సౌరవ్ గంగూలీ హాజరయ్యారు.







## వైఎస్సార్ ఘాట్ వద్ద

# వైఎస్ జగన్ ఘన నివాళి

- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న వైఎస్ కుటుంబ సభ్యులు

**ఇడుపులపాయ,మహానాడు:**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఘనంగా నివాళులర్పించారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

వైఎస్ జగన్, ఆయన సతీమణి శ్రీమతి వైఎస్ భారతి, తల్లి వైఎస్ విజయమ్మతో పాటు ఇతర కుటుంబ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు.. వైఎస్సార్ ఘాట్ వద్ద పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు.



# విజయవాడ వెళ్ళే పలు రైళ్లు రద్దు

**న్యూఢిల్లీ,మహానాడు:**

దేశవ్యాప్తంగా భారతీయ రైల్వే అన్ని డివిజన్ల పరిధిలో సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునీకీకరణ పనులు చేపట్టింది. దీనిలో భాగంగా విజయవాడ డివిజన్‌లో కూడా పనులు జరుగుతుండటంతో ఈ నెల రెండోతేదీ నుంచి 29వ తేదీ వరకు డివిజన్ పరిధిలో పలు రైళ్లను రద్దు చేశారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రయాణికులు సహకరించాలని విజయవాడ డివిజన్ అధికారులు కోరారు.

**విజయవాడ, రామవరప్పాడు మధ్య పాక్షికంగా రద్దయిన రైళ్లు**

మచిలీపట్నం-విజయవాడ (07896)
విజయవాడ-మచిలీపట్నం (07769),
నర్సాపూర్-విజయవాడ (07863),
విజయవాడ-మచిలీపట్నం (07866),
మచిలీపట్నం-విజయవాడ (07770),
విజయవాడ-భీమవరం జంక్షన్ (07283),
మచిలీపట్నం-విజయవాడ (07870),
విజయవాడ-నర్సాపూర్ (07861)

గుణదల, భీమవరం, నిడదవోలు మీదుగా దారి మళ్లించిన రైళ్ల వివరాలు

సెప్టెంబరు 2, 9, 16, 23 తేదీల్లో ఎర్నాకుళం - పాట్నా (22643), 7, 14, 21, 28 తేదీల్లో భావ్ నగర్ - కాకినాడపోర్ట్ (12756), 4, 6, 11, 13, 18, 20, 25, 27 తేదీల్లో బెంగళూరు - గౌహతి (12509) రైళ్లను దారి మళ్లించారు. 2, 4, 6, 7, 9, 11, 13, 14, 16, 18, 20, 21, 23, 25, 27, 28 తేదీల్లో ఛత్రపతి శివాజీ టెర్మినస్ - భువనేశ్వర్ (11019), 2 నుంచి 29వరకు ధన్‌బాద్ - అలెప్పి (13351), 5, 12, 19, 26తేదీల్లో టాటా - యశ్వంత్‌పూర్ (18111)

సెప్టెంబరు 4, 11, 18, 25 తేదీల్లో జసిధి(జార్కండ్) - తాంబరం (12376), 2, 9, 16, 23 తేదీల్లో హాతియా -



ఎర్నాకుళం (22837), 7, 14, 21, 28 తేదీల్లో హాతియా - బెంగళూరు (18637), 3, 8, 10, 15, 17, 22, 24, 29 తేదీల్లో హాతియా - బెంగళూరు (12835), 6, 13, 20, 27 తేదీల్లో టాటా - హాతియా (12889). ఈ తేదీల్లో ప్రయాణికులు దారి మళ్లించిన రైళ్ల మార్గాలకు అనుగుణంగా తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. విజయవాడ-గూడూరు డివిజన్ మధ్య, విజయవాడ-విశాఖ పట్నం మధ్య మూడో రైల్వే లైను నిర్మాణ పనులు జరుగుతుండటంతో ఆయా మార్గాల్లో కూడా కొన్నింటిని అధికారులు రద్దు చేశారు.

అయితే ప్రయాణికుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో కొన్నింటిని పునరుద్ధరించారు.

# సాక్షి పత్రిక రోత రాతలను మానుకోవాలి

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:**

విజయవాడ నగరంలో వరద సహాయక చర్యలను దగ్గరుండి, వేగవంతం చేస్తున్న చంద్రబాబు, లోకేష్ మీద జగన్ రెడ్డి మానస పత్రిక సాక్షిలో విషపు రాతలు రాయటాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి ఖండించారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక రాష్ట్రానికి విపత్తు కలిగినప్పుడు రాజకీయాలకు, ప్రాంతాలకు, సిద్ధాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో బాధితులకు అండగా నిలబడాలి తప్ప విమర్శించకూడదన్నారు. ఆదివారం నుంచి కలెక్టరేట్‌ను సచివాలయంగా మార్చుకొని అధికారులతో సమీక్షా జరుపుతూ, బస్సులోనే బస చేసి వరద బాధితులకు అండగా నిలబడి, బోట్లు, హెలికాప్టర్ ద్వారా లక్షలాది భోజన, మెడిసిన్ ప్యాకెట్లను ప్రజలకు అందేటట్టు చూసిన చంద్రబాబు మీద బురద చల్లటానికి ప్రయత్నించటం సాక్షికి అలవాటేనని విమర్శించారు. అలాగే, మంత్రి లోకేష్ వరద బాధితులను వదిలేసి హైదరాబాద్ వెళ్ళినట్టు రాయడం ఏమిటని నిన్న లోకేష్ మంగళగిరిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారని గుర్తుచేశారు.



మీ యజమాని జగన్ రెడ్డి గతంలో విశాఖలో హుదూద్ తుపాను సంభవిస్తే "అవెంజర్స్" సినిమా చూసి సేద తీరారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. నేడు కూడా అదే మాదిరిగా వరద తగ్గిన సమయంలో తూతూ మంత్రం పర్యటించారని ఈ విషయం కూడా సాక్షిలో ప్రచురిస్తే బాగుంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హితవు పలికారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 03, సెప్టెంబర్ 2024



# అక్షయపాత్ర సరికొత్త రికార్డు

- **ఒకేరోజు 3 లక్షల మందికి భోజనం**

విజయవాడ, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మంగళగిరిలో అక్షయ పాత్ర సరికొత్త రికార్డు సృష్టించింది. ఒకేరోజు 3 లక్షల మందికి ఆహారం తయారు చేసి ఈ ఘనత సాధించింది. విజయవాడ వాసుల్ని ఆదుకునే క్రమంలో వారికి ఆహారం తయారు చేసి పంపాలని అక్షయపాత్ర సంస్థను సీఎం చంద్రబాబు కోరారు. దీంతో 3 లక్షల భోజనం ప్యాకెట్లు తయారు చేసి పంపించింది. అక్షయపాత్ర సర్వీసులో ఇదే రికార్డు అని సంస్థలో పని చేసే వారు తెలిపారు.






### కృష్ణనది పరివాహ ప్రాంత ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

- **ప్రజలకు వైఎస్ఆర్సిపి అండగా ఉంటుంది**
- **ఉల్లిపాలెం-హంసలదీవి మధ్యలో కృష్ణానది కరకట్టను పరిశీలించిన,మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు**

అవనిగడ్డ,మహానాడు:

కృష్ణా నది పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైయస్ఆర్సీపీ అవనిగడ్డ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు..అవనిగడ్డ నియోజకవర్గంలో ఇప్పటికే పలులంక గ్రామాలువరదనీటి చిక్కుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కోడూరు మండలం ఉల్లిపాలెం-హంస దివి మార్గమధ్యంలోని కృష్ణానది కరకట్టబలహీనంగా ఉండటంతో ఆ కరకట్ట ను పరిశీలించారు..అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులతోను చర్చించారు.

ఎగువ నుంచి సుమారు 11 లక్షల క్యూసెక్కులు పైగా వరద నీరు కిందకు వదులుతున్నారని అధికారులు ప్రకటన చేశారని అన్నారు..చాలా ఆందోళనగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రజలు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

కరకట్టబలహీనంగా ఉన్నచోట్ల అధికారులు వెంటనే స్పందించి ప్రతిష్టకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు..వైసీపీ ప్రజానీకానికి ఎప్పుడు అండగానే ఉంటుందని ఆయన అన్నారు..ఈ పరిశీలలో వైసీపీ సీనియర్ నాయకులు కడవకోల్లు నరిసింహారావు, కోడూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## నందమూరి హరికృష్ణకి ఘన నివాళులు

చైతన్య రథసారథి, తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, అందరిని అప్యాయంగా పలకరించే గొప్ప వ్యక్తి దివంగత నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ.

## ప్రజా నాయకుడు పవన్ కల్యాణ్

- **టీడీపీ 'దర్శి' ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మహానాడు:

సామాజిక స్ఫూర్తితో పరిపాలిస్తున్న ప్రజా నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సోమవారం జరిగిన ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొని, మాట్లాడారు. పవన్ స్ఫూర్తితో రాజకీయాలలో అనేకమంది కొత్తవారు అడుగుపెట్టారని అన్నారు.




రాజకీయాల్లో సరికొత్త విధానాలకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్ర వేయించుకున్న వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. స్థానిక సంస్థల బలోపేతం, గ్రామాల అభివృద్ధి, మహిళల సాధికారిక కోసం గ్రామ సభల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రజా నాయకుడని తెలిపారు. ఇదిలావుండగా, హెచ్ ఆర్ సి ఓ అనే హైదరాబాద్ వారి సహకారంతో నియోజకవర్గంలో నిరుద్యోగులను గుర్తించి వివిధ రంగాలలో వారికి ఉన్న నైపుణ్యాల ఆధారంగా ఉపాధి కల్పించేందుకు గొట్టిపాటి లక్ష్మి రూపకల్పన చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఇది ఒక తొలి అడుగుగా లక్ష్మి తెలిపారు.




### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో

## కర్నూలు జిల్లా టాప్

- **వరుసగా రెండు నెలలు పెన్షన్ల పంపిణీలో అగ్రస్థానంలో కర్నూలు జిల్లా**

కర్నూలు,మహానాడు:

సెప్టెంబర్ మాసంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో 99.47 శాతంతో కర్నూలు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది.కర్నూలు జిల్లాలో మొత్తం 2 లక్షల 42 వేల 583 పెన్షన్‌లు ఉండగా అందులో 2 లక్షల 41 వేల 293 పెన్షన్ లను పంపిణీ చేసి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది.

గత ఆగస్టు మాసంలో కూడా పెన్షన్ల పంపిణీలో 98.03 శాతం తో జిల్లా రాష్ట్రంలో టాప్‌లో నిలిచింది.. వరుసగా రెండు నెలలూ పెన్షన్ల పంపిణీలో జిల్లా అగ్రస్థానంలో నిలవడం విశేషం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డెత్ కేసులు తీసివేయడం, 50 మందికి ఒక పెన్షన్ పంపిణీ అధికారిని నియమించుకోవడం, పెన్షన్ దారులకు ముందుగా సమాచారం అందించడం వంటి ప్రణాళికా బద్ధమైన చర్యల వల్ల పెన్షన్ల పంపిణీలో జిల్లా అగ్రస్థానంలో నిలుస్తోంది.

## 121 ఏళ్ల చరిత్రలోనే అతి పెద్ద వరద

- **సీఎంవో ట్వీట్**

విజయవాడ,మహానాడు:

ప్రకాశం బ్యారేజీకి 121 ఏళ్ల చరిత్రలో ఇదే అతి పెద్ద వరద అని సీఎంవో ఆంధ్రప్రదేశ్ ట్వీట్ చేసింది. 1903, 2009లో అత్య ధికంగా పది లక్షల క్యూసెక్కుల ప్రవాహం దాటగా ఇప్పుడు ఏకంగా 11.36 లక్షల క్యూసెక్కులు



దాటేసినట్లు తెలిపింది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజల కష్టాలు తీర్చుడానికి సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను సమర్థవంతంగా నడిపిస్తున్నారని పేర్కొంది.

## రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర

- **వరద బాధితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పందన**
- **మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

కరీంనగర్,మహానాడు:

వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. వరదలతో రాష్ట్ర



ప్రజలు అష్టకష్టాలు పడుతుంటేమొద్దు నిద్ర పోతున్నది రేవంత్ సర్కార్. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికి వెళ్లాలన్నా హెలికాప్టర్ దొరుకుతుంది. కానీ వరదలో చిక్కుకున్న ప్రజలకు కాపాడేందుకు హెలికాప్టర్ దొరకదా?

కేసీఆర్ పాలనలో వరదల సమయంలో వరద బాధితుల ఆపత్కాలంలో కంటికి రెప్పలా నిలిచారు. గతంలో వరదలు వస్తే కెసిఆర్ స్వయంగా పరామర్శించి.. ధైర్యాన్ని ఇచ్చారు. తక్షణ సాయం కింద ములుగు జిల్లాకు రూ. 2.5కోట్లు, భూపాలపల్లికి రూ. 2కోట్లు, మహబూబాబాద్‌కు రూ. 1.50కోట్లు విడుదల చేశారు.

గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు పరిహారం అందిస్తామని చెప్పారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రూ. 25 లక్షలు పరిహారం ప్రకటించండి.

### వరద బాధితులను ఆదుకోవడంలో

## ప్రభుత్వం విఫలం

ఖమ్మం,మహానాడు:

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పుట్టెడు దుఃఖంతో ఉన్న ప్రజల్ని ఆదుకునేందుకు సహాయక చర్యలు మరింత ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టడంలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని వరద బాధితులు ఆక్రోశంతో ఉన్నారన్నారు.

ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి మున్నేరు వరద ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలించిన అనంతరం సోమవారం మధ్యాహ్నం ఖమ్మం తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఇటువంటి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు తమ బీఆర్ఎస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టి ప్రజల్ని కాపాడే వాళ్లమన్నారు.హెలికాప్టర్స్ ను వెంటనే రంగంలోకి దింపే




వాళ్లమని, ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకునే వాళ్లమని ఎంపీ రవిచంద్ర వివరించారు.

ముంపు ప్రాంతాలలో తిరిగినప్పుడు బాధితుల కష్టాలు, వారికి జరిగిన నష్టాన్ని చూసి కన్నీళ్లు పెట్టుకున్నామన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో మున్నేరు ఉగ్రరూపం దాల్చిందని, గతేడాది వరద వచ్చినప్పుడు సహాయక చర్యలు చేపట్టడడం జరిగిందన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తో తాను, పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా తదితర పెద్దలతో పాటు కలిసి వరద శాశ్వత నివారణకు కరకట్ట నిర్మాణానికి 690కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు.

## మంగళగిరిలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ మురుగుడు

మంగళగిరి,మహానాడు:

రత్నాల చెరువు నందు ఎమ్మెల్సీ పర్యటించి భారీ వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను, మగ్గాల షెడ్డులను పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోరారు..

అనంతరం ఆయన మీడియా వారితో మాట్లాడుతూ వరదల్లో మరణించిన వారికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తక్షణమే సహాయక



చర్యలను మరింత ముమ్మరం చేయాలని, బాధిత కుటుంబాలను అన్నివిధాల ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యటించిన వారిలో చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి, ఎంటిఎంసి వైసిపి అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, స్థానిక వైసిపి నాయకులు ఉన్నారు.

## నిరాశ్రయులకు నేరుగా ఆహారం అందజేసిన ఎమ్మెల్యే వసంత

- **విజయవాడ జెఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో స్వయంగా పర్యటన**

విజయవాడ రూరల్,మహానాడు:

వరద ముంపు ప్రాంతాల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నేరుగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తు న్నారు. ఆహార పంపిణీ, బాధితుల తరలింపు చేపట్టి నిరాశ్రయులకు నేనున్నా అంటూ భరోసా ఇస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తిగా సహాయ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టారు.



విజయవాడలో జక్కంపూడి జెఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో సోమవారం వరద బాధితులకు, నిరాశ్రయులకు ఆహారం, తాగునీరు, పాలు, బిస్కెట్లను స్వయంగా అందజేశారు. మూడు పూటలా బాధితులకు ఆహారం అందించే విధంగా చర్యలు చేపట్టారు.

చిన్నారులు, గర్భిణు లను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టారు. ఒకే ప్రాంతంలో కాకుండా మారుమూల ప్రాంతాలకు కూడా లోడర్‌లో వెళ్ళి ఆహారాన్ని అందజేశారు. వరద సహాయక చర్యల్లో నేరుగా పాల్గొంటూ అందరిలో స్ఫూర్తి నింపుతున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 03, సెప్టెంబర్ 2024





# జక్కంపూడిలో బాబు పర్యటన



## ● రెండోరోజూ ఆగని పరామర్శ

విజయవాడ,మహానాడు:
వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు. కృష్ణలంక, జక్కంపూడి ప్రాంతాల బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రకాశం బ్యారేజీ దిగువన వరద పరిస్థితిని పరిశీలించి.. లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.





# నా ఆఫీసులను వాడుకోండి

- విజయవాడ, గుంటూరు, రేపల్లెలో ఉన్నాయ్
- కరకట్ట పనులను వెంటనే చేపట్టండి
- అధికారులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు




విజయవాడ, మహానాడు:
భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే విజయవాడ, గుంటూరు, రేపల్లెలోని నా క్యాంపు కార్యాలయాలను పునరావాస కేంద్రలుగా రెవెన్యూ అధికారులు ఉపయోగించుకోవాలి. గతంలో వరదల వల్ల కోతలకు గురైన కరకట్టల మరమ్మతు పనులను రెవెన్యూ అధికారులు వెంటనే చేపట్టాలి. భారీ వర్షాల కారణంగా పలుచోట్ల కరకట్టలు దెబ్బతిన్నాయి.

వర్షాలు తగ్గుముఖం పట్టిన చోట్ల కరకట్ట పనులను వెంటనే చేపట్టాలి. కరకట్టలు బలహీ నంగా ఉన్నచోట్ల కట్ట పటిష్ఠంగా ఉండే విధంగా చర్యలు తీసు కోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

కట్ట కింద ఉండే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా అధికారులు సమన్వయం చేసుకోవాలి. భారీ వర్షాలు, వరదల సమయంలో నదీ తీర గ్రామాల ప్రజలు ముంపు బారిన పడుతున్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలోని కరకట్టల పటిష్ఠతపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడంతో ఇప్పుడు మరింత ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో మరమ్మతు పనులు చేపడుతూనే తీర గ్రామాల వెంబడి మరిన్ని కరకట్టలను నిర్మించేందుకు అధికా రులు ప్రణాళిక సిద్ధం చేయాలి. ఈ వర్షాల వల్ల పాము కాట్లకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ పాము కాటు మందులను అందుబాటులో ఉంచుకోవాలి.

# రహదారులు, భవనాల రక్షణపై
# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం



అమరావతి,మహానాడు:
వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, భవనాల సంరక్షణ విషయంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు.

వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో వరద ప్రభావిత జిల్లాలు కృష్ణా, గుంటూరు, పల్నాడు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన ఆర్ అండ్ బి శాఖ ఎస్.ఈ, ఈఈ, ఇతర అధికారులతో మంత్రి జనార్ధన్ రెడ్డి ఆర్ అండ్ బి ఉన్నతాధి కారులు ఈ.ఎన్.సి, సీఈలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఆయా జిల్లాల్లో వరదలు, రోడ్లు, భవనాల పరిస్థితులపై అధికారులను ఆరా తీశారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం సుమారు 2,000 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బ తిన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం

- ప్రకాశం బ్యారేజీ నుండి రికార్డు స్థాయిలో నేడు 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీటి విడుదల





మహానాడు:
1852-55 మధ్య కాలంలో సర్ ఆర్థర్ కాటన్ నేతృత్వంలో కృష్ణా నదిపై నిర్మించిన ప్రప్రథమ ప్రాజెక్టు విజయవాడ ఆనకట్ట. 1903లో అత్యధికంగా 10.61 లక్షల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేశారట. దాన్ని గమనంలో ఉంచుకొని 1952 -58లో పునర్నిర్మాణం చేసినప్పుడు గరిష్టంగా 11.90 లక్షల క్యూసెక్కుల వరద నీటి విడుదలకు వీలుగా ప్రకాశం బ్యారేజీని డిజైన్ చేశారు.

2009 అక్టోబరు వరదల సమయంలో గరిష్టంగా 10.90 లక్షల క్యూసెక్కులను విడుదల చేశారు. నేడు 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేసినట్లు అధికారికంగా వెల్ల డించారు. పులిచింతల నుండి 5,43,617 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మున్నేరు నుండి 1,86,962 క్యూసెక్కుల నీరు కృష్ణా నదిలో చేరుతున్నదని ప్రభుత్వ వెబ్సైట్‌లో పేర్కొన్నారు. ఈ గణాం కాలను బట్టి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టినట్లే. ప్రకాశం బ్యారేజీపై ఒత్తిడి తగ్గుతుంది. కృష్ణా నది మరీ ప్రధానంగా విజయవాడలోని బుడమేరు వరద బాధిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం.

- టి.లక్ష్మీనారాయణ
ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక

## తీరం దాటిన ప్రళయం!



అయ్యోఎంతఘోరం
ఈ తుఫాను ఒక ధ్వంస రచన
వరద బీభత్సం ఒక దగ్ధగీతం

తెలుగునేల గుండెల్లో
ప్రకృతి విసిరిన జల ఖడ్గం

సుజలాం... సుఫలాం..
ముక్కలైన వాక్యాలు
నేడు ఖండిత హృదయమై...
భరతమాతజి

కనుచూపు మేరా నీటి ఎడారి
కనువిప్పు లేని మనిషి బికారి

కన్నీటి వరదలో
మునిగిన పేదరికం
నేలరాలిన చేలు
వెన్ను విరిగిన రైతన్నలు

తినే తిండి ఉండే గుడిసె
కట్టుకునే బట్ట గొడ్డు గోదా
సర్వం కృష్ణార్పణం
రామ్ తేరి గంగా మైలీ

ఆకుపచ్చని సముద్రంలో
అల్పపీడన ద్రోణి
కన్నీటి ద్వీపంలో గ్రామాలు
నీటి మంటల్లో కాలుతూ. ..

ఆకలి ఎలుగెత్తి పిలుస్తుంటే
ఆకాశంనుంచి రాలే
ఆహారపొట్లాలకై
ఎదురుచూస్తూ...సామాన్య జనం

మనిషితనమే ముంపుకు గురై..
అడవులను నరికేస్తూ
చెరువుల దురాక్రమణలో
చెరుపు చేసిన అధికారం
ఈ నీతితప్పిన స్వార్థ జగాన
నెపం ఎవరిపైన వేద్దాం ?

ప్రాణుల ఊపిరి లూదే నీరు
వెండిపట్టీలై భాసించే నీరు
వానబాణాలు వేస్తూ
వెంటాడి వేటాడుతుంటే
జలసమాధి లో నేలతల్లి

ఏ నీటి సంగ్రామం లో నైనా
బలయ్యేది బడుగుజీవులే కదా
బాల్యంలో కాగితపు పడవలు చేసి
ఆడుకునే వాళ్ళం
ఇప్పుడిక్కడ వరదొస్తే చాలు
మా బతుకులే
చిల్లుపడవల ఇల్లులైనాయి

లోకమే కాదు కాలమూ
కలుషితమైన నేపథ్యంలో.
విషతుల్యమైన పర్యావరణం
నెత్తుటి జెండా ఎగురేస్తూ...

ప్రకృతి కాంతను ప్రేమిస్తే ప్రణయం
ద్వేషిస్తే ప్రళయం

ఓవైపు కరువు తాండవం
మరోవైపు తుఫాను విలయం
కాలమెప్పుడూ రెండంచుల కత్తే

నీరైనా కన్నీరైనా తీరం దాటితే
ఎగిరేది ఏడవనెంబరు జెండా

ఇప్పుడిక్కడ
నీట మునిగిన నేలతల్లికి
చేయుత నిచ్చేందుకు
ఆపన్న హస్తాలు కావాలి

మనిషిభాష తెలిసిన వారెవరైనా
దయచేసి అనువదించండి
అందరం మానవహారమై
కలసికట్టుగా కదలిరావాలి అని


ఎలుగెత్తి చాటండి
ఎగిరే జాతీయ పతాకాలై

-సరికొండ నరసింహ రాజు



# రంగంలోకి నేవీ హెలికాప్టర్లు

విజయవాడ, మహానాడు:
వరద బాధిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు నేవీ హెలికాప్టర్లు రంగంలోకి దిగాయి. హకింగ్ పేట ఎయిర్ బేస్ నుండి బయలు దేరిన మరో నాలుగు హెలీకాప్టర్లు. వరద ముంపు ప్రాంతాల్లో హెలీ కాప్టర్ల ద్వారా ఆహారం, మంచినీరు సరఫరాకు చర్యలు. ఇప్పటి వరకు 2,97,500 మందికి ఆహారం, మంచినీరు అందజేత. నిరాశ్రయుల కోసం విజయవాడ నగరంలో 78 పునరావాస శిబిరాలు ఏర్పాటు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా 17 చోట్ల తెగిపోయిన రోడ్లు, పునరుద్ధరణకు చర్యలు. వరద బాధితులకు ఆహారం, మంచినీరు పంపిణీ కార్యక్రమాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నిమగ్నమయ్యాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి ఎప్పటికప్పుడు వరద సహాయ చర్యలను పర్యవేక్షిస్తూ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సూచనలు ఇస్తున్నారు.







జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 03, సెప్టెంబర్ 2024



రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్పీ సిసోడియా విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం విస్తృతంగా పర్యటించారు. బాధితులకు ప్రభుత్వం తరపున భరోసా కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా సహాయక చర్యలు చేపట్టడం జరుగుతోందని ఈ సందర్భంగా తెలిపారు.



జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు, నగర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షుడు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, మహానాడు: నరసరావుపేటలో ఎలాంటి సమస్య ఉన్నా తనకు చెప్పొచ్చని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నియోజకవర్గంలో పర్యటిస్తూ..రోడ్డు పక్కన ఉన్న టీ స్టాల్ వద్ద టీ



తాగుతూ సామన్యులతో ముచ్చటించారు. గత పాలనకు నేటి పాలనకు తేడా ఏమైన గుర్తించారా అని అడిగారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే నేరుగా వచ్చి ముచ్చటించడం, సమస్యలపై ఆరా తీయడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



భారీ వర్షాలకు కంతేరు అండర్ పాస్ బ్రిడ్జి దెబ్బ తిని రాకపోకలు నిలిచిపోయాయి. డివిజన్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం), ఇంజనీరింగ్ సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ బ్రిడ్జిని సోమవారం పరిశీలించారు. త్వరతగతిన నిర్మాణ పనులు చేపట్టాలని, ఇంజనీరింగ్ సిబ్బంది డిజైన్‌ను పరిశీలించి మోడిఫికేషన్ చేయాలని డీఆర్ఎంని ఎమ్మెల్యే కోరారు.

## లుథియానా నుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

గన్నవరం, మహానాడు: లుథియానా నుండి ఆర్మీ విమానంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నాయి. సుమారు 100 మంది ఉన్నారు. ఆర్మీ హెలికాప్టర్, బోట్లతో విజయవాడ వరద ప్రాంతాల్లోకి వెళతాయి.





## ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రవీణ్ పర్యటన

అమరావతి, మహానాడు: అమరావతి మండలంలో ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయ కార్యక్రమాలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేపట్టారు. అమరావతి గ్రామంలోని పలు కాలనీలు, నరుకుళ్లపాడు, యండ్రాయి గ్రామాల్లో పలు ప్రాంతాలను సోమవారం ఆయన పరిశీలించారు. ముంపు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు నేను ఉన్నానంటూ భరోసా ఇస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించేలా కూటమి నాయకులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. భారీ వరద నేపథ్యంలో ప్రజలు బయటకు రాకుండా ఉండాలని, వరద నీటిలో చిక్కుకున్నా వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను కోరారు. వరద బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బాధితులకు తెలిపారు.

## సహాయక చర్యల్లో మంత్రి సత్యకుమార్ సిబ్బంది

- 400 మందికి ఆహారం, పండ్లు, మంచినీరు పంపిణీ

విజయవాడ, మహానాడు: విజయవాడ, గుంటూరు జిల్లాల్లో వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని, బాధితులకు ఆహారం, మంచినీరు అందించాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తన పేషీలోని సిబ్బం



దిని ఆదేశించారు. మంత్రి ఆదేశాల ప్రకారం పెనమలూరు నియోజకవర్గం పెనమలూరు మండలంలోని పెద్ద పులిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో 400 మంది వరద బాధితులకు ఆహారం, పండ్లు, మంచినీరును ఆయన పేషీ సిబ్బంది అందజేశారు.

గ్రామంలోని పీహెచ్ సీలో ఉన్న డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి అవసరమైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. మరిన్ని గ్రామాల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు మంత్రి పేషీ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ సహాయక కార్యక్రమాల్లో బీజేపీ సీనియర్ నాయకులు వల్లూరు శ్రీమన్నారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి వాడపల్లి తేజ, డీపీవో అలవాల పవన్ కల్యాణ్, సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర మందుల కిట్ల పంపిణీ

- వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు

విజయవాడ, మహానాడు: తుపాను, భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపునకు గురైన విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుడ్ ప్యాకెట్ల తో పాటు అత్యవసర మందుల కిట్లను వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పంపిణీ చేస్తోంది. ఈ



మేరకు ఆ శాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. 14 మెడికల్ రిలీఫ్ క్యాంపుల్లో అత్యవసర మందుల కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. మెడికల్ రిలీఫ్ క్యాంపుల్లో 24 గంటలూ వైద్య సేవలందించేందుకు డాక్టర్లు, సిబ్బంది నియామకం, అందుబాటులో సరిపడా మందులు, అత్యవసర మందుల కిట్‌లో ఆరు రకాల మందులతో పాటు ఎలా వాడాలన్న వివరాలతో కరపత్రాల పంపిణీ, ఆరోగ్య సమస్యల విషయంలో ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు, రేయింబవళ్లూ సేవలందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కృష్ణబాబు ఆదేశించారు.



## 6 హెలికాప్టర్లతో సహాయక చర్యలు

విజయవాడ, మహానాడు: ఆరు హెలికాప్టర్ల ద్వారా పులిహోర, బిస్కెట్లు, మందులు, వాటర్ బాటిళ్లు, సాఫ్ట్ డ్రింక్స్‌ను ఎన్ డిఆర్ ఎఫ్ బృందాలు వరద బాధితులకు పంపిణీ చేస్తున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేష్ వరద సహాయ చర్యలపై నిరంతర సమీక్షిస్తున్నారు. వరదముంపునకు గురైన సింగ్ నగర్, జక్కంపూడి, కండ్రిగ, అజిత్ సింగ్ నగర్, డాబా కోట్ల సెంటర్, లూనా సెంటర్ ప్రాంతాల్లోని అపార్ట్ మెంట్లలో నివసిస్తున్న వారికి డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల పంపిణీ చేస్తున్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070 లకు వస్తున్న విన్నపాలపై ఎప్పటికప్పుడు స్పందించేలా ఏర్పాట్లు చేశారు. ఐవీఆర్ఎస్ ద్వారా వరద బాధిత ప్రాంతాల ప్రజల నుంచి సహాయ చర్యలను యంత్రాంగం తెలుసుకుంటోంది. ముంపు ప్రాంతాల్లో 3.9 లక్షల ఆహార పొట్లాలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు.

### శాంతించిన కృష్ణమ్మ

కృష్ణమ్మ వరద తగ్గుముఖం పట్టింది. ప్రకాశం బ్యారేజి వద్ద 11.41లక్షల క్యూసెక్కుల నుంచి 11.33 లక్షల క్యూసెక్కులకు వరద ప్రవాహం తగ్గింది. కాగా, జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా కృష్ణలంక పరిసరాలు మునిగి పోయాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్కడ ఉన్న శ్మశానం ప్రాంతంలో రిటైనింగ్ వాల్ కట్టకుండా గత ప్రభుత్వం విడిచిపెట్టిందంటున్నారు.

## వరద బాధితులను ఆదుకుంటున్నాం...

- ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు

వేమూరు, మహానాడు: వరద బాధితులకు అధికార యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలు అందిస్తున్నామని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు తెలిపారు. లంక గ్రామాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను అధికారులు, నాయకులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. ప్రకాశం బ్యారేజ్ కట్టిన తర్వాత ఇంతవరకు కనివిని ఎరుగని రీతిలో ఎక్కువ వరద వచ్చిందని, 11 లక్షల క్యూసెక్కుల పైన నీరు కిందకి విడుదల చేశారన్నారు. వేమూరు నియోజకవర్గానికి సంబంధించి కొల్లూరు, భట్టిప్రోలు మండల పరిధిలో లంక గ్రామాలు దాదాపు 20 గ్రామాలు



నీట మునిగిన పరిస్థితి ఉందన్నారు. అధికారులతో సమన్వయం చేసుకొని వారిని పునారవాస కేంద్రాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. వారికి కావలసిన నిత్యవసర సరుకులు, ఆహారం, మంచినీరు అందిస్తున్నట్టు తెలిపారు. దాదాపుగా 40 పడవలను అందుబాటులో ఉంచాం... ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా కూడా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నాం... అన్ని శాఖలను సమన్వయపరచుకొని సహాయ కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు. ప్రజలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేతోపాటు బాపట్ల కలెక్టర్, మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుక

సత్తెనపల్లి, మహానాడు: సత్తెనపల్లి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కల్యాణ్ జన్మదిన వేడుక సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ



ముఖ్యఅతిథిగా హాజరై ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి, మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల నాయకులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 03, సెప్టెంబర్ 2024

వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. కృష్ణలంక, జక్కంపూడి ప్రాంతాల్లో పర్యటించి, అక్కడి పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రకాశం బ్యారేజీ దిగువన వరద పరిస్థితిని పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.




































ప్రకాశం బ్యారేజీ వద్ద సోమవారం రాత్రి వరద ఉద్ధృతిని పర్యవేక్షించి, గేట్లకు పడవలు ఢీ కొట్టిన ప్రాంతాన్ని పరిశీలించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు. అనంతరం జక్కంపూడి, సింగ్ నగర్‌లో పర్యటించారు.

11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 03, సెప్టెంబర్ 2024



విజయవాడ 46వ వార్డును ముంచెత్తిన వరదల్లో చిక్కుకున్న... రోజుల పసికందుని, దివ్యాంగులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది..

## జల దిగ్బంధంలో హోం మంత్రి ఇల్లు!



విజయవాడలోని హోం మంత్రి అనిత ఇంటిని వరద చుట్టుముట్టింది. ఆమె కుటుంబం ఇంట్లో చిక్కుపోయింది. సమాచారం తెలుసుకున్న అధికారులు ఓ ట్రాక్టర్ సాయంతో ఆ కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు.



పెనుగంచిప్రోలు మున్నేరు బ్రిడ్జి వద్ద వరద పరిస్థితిని, చెరువు కట్ట వద్ద, ముళ్ళపాడు రోడ్డు కల్వర్టు,ముచ్చింతల రోడ్డుకు ఏర్పడిన గండికి సంబంధించి జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



వరద ఉధృతికి దెబ్బతిన్న పాలేరు కెనాల్‌ను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగు పక్కన ఉన్న పోలేపల్లి రాజీవ్ గృహకల్ప కాలనీని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





ఖమ్మం నాయకనిగూడెం దగ్గర దెబ్బ తిన్న రోడ్డు, పాలేరు ఏరును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి.



మంత్రి నారా లోకేష్ సహకారంతో నీరుకొండ వరద బాధితులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

200 మంది బాధితులకు భోజనం పంపిణీ చేయించిన మంత్రి నారా లోకేష్



ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం సన్నాహాలు..



వరద సహాయ కార్యక్రమాల్లో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వసంత కృష్ణ ప్రసాద్‌లతో కలిసి పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమా



జయవాడ అజిత్ సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి అచ్చెన్నాయుడు









డ్రోన్‌ల ద్వారా వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం చేరవేసేందుకు తీసుకువచ్చిన డ్రోన్‌ల పని తీరును సీఎంకు వివరించిన అధికారులు



ఖమ్మం జిల్లా రూరల్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రమాదవశాత్తు బైక్‌పై కింద పడి గాయాలు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 03, సెప్టెంబర్ 2024



## ఘనంగా బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుకలు

### - జై బాలయ్య అంటూ నినాదాలు!

నటుడిగా నందమూరి బాలకృష్ణ ప్రయాణానికి 50 ఏళ్లు. ఈ సందర్భంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లో ఆదివారం భారీ స్థాయి స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించింది. టాలీవుడ్‌తోపాటు ఇతర సినీ పరిశ్రమల ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు తరలివచ్చారు. బాలకృష్ణతో సినిమాలు చేసిన దర్శకులతో పాటు సినీ ప్రముఖులు చిరంజీవి, వెంకటేశ్, శ్రీకాంత్, రానా, నాని, గోపీచంద్, శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర, రాఘవేంద్రరావు, బీ.గోపాల్, పరుచూరి బ్రదర్స్, సిద్దు జొన్నలగడ్డ, విజయ్ దేవరకొండ, అల్లరి నరేష్, నిర్మాతలు డి సురేష్ బాబు, జెమినీ కిరణ్, సుహాసిని, ఇంద్రజ, మాలశ్రీ, సుమలత తదితరులు ఈవెంట్‌లో పాల్గొన్నారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ " రోజు ఇంతమంది అభిమానులు, నా తోటి నటీనటులు, నాతో పని చేసిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నాకు జన్మను ఇచ్చిన తల్లి తండ్రులకు, నాకు ఇంతటి అభిమానాన్ని ఇచ్చిన మీ అందరినీ నా గుండెల్లో పెట్టుకుంటాను. అలాగే నా కుటుంబం అయిన నిర్మాతలు, దర్శకులు, నటులు, కళాకారులు, సాంకేతిక బృందం, నా హాస్పిటల్ బృందం, హిందూపూర్ ప్రజలు, నా అభిమానులు అంత కలిసి ఈ వేడుకను ఇంత గొప్ప విజయం పొందేలా చేసినందుకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. దీనికి వెనుక ఉంది నడిపించిన మా అసోసియేషన్, నిర్మాతల మండలి, ఛాంబర్ దితరులకు ప్రత్యేక ధన్యవాదాలు. నేను నా తండ్రి నుండి నేర్చుకున్నది నటన మాత్రమే కాదు. క్రమశిక్షణ, సమయానుకూలంగా, సంస్కారం. అలాగే అక్కినేని నాగేశ్వరరావు గారు దగ్గర నుండి అదే నేర్చుకున్నాను. అలాగే నేను చేసే ప్రతి పనిలో అండగా ఉంటున్న నా భార్య వసుంధరకు ధన్యవాదాలు" అని అన్నారు.

## 'బిల్లా రంగ బాషా' స్పెక్టక్యూలర్ కాన్సెప్ట్ వీడియో



సూపర్ స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్, దర్శకుడు అనూప్ భండారి బ్లాక్ బస్టర్ 'విక్రాంత్ రోణ' తర్వాత మరోసారి చేతులు కలిపారు. హనుమాన్ తో పాన్ ఇండియన్ బ్లాక్ బస్టర్ అందుకున్న నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై హై బడ్జెట్, భారీ కాన్వాస్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా ఫ్యూచర్ లో జరగబోయే కథను పరిచయం చేసే కాన్సెప్ట్ వీడియోతో పాటు 'బిల్లా రంగ బాషా' అఫీషియల్ లోగో ని మేకర్స్ రివిల్ చేశారు. యూనిక్ అప్రోచ్ సినిమాలు చేయడంలో అనూప్ భండారి దిట్ట. ఈ వీడియో ప్రేక్షకులని మెస్మరైజ్ చేసింది. కాన్సెప్ట్ వీడియో క్రీ.శ. 2209లో జరిగిన భవిష్యత్తు గురించి గ్లింప్స్ ని అందిస్తోంది. ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ, ఈఫిల్ టవర్, తాజ్ మహల్ స్మాస్ అయినట్లుగా చూపిస్తూ, ఒక వ్యక్తి అన్నింటినీ జయించినట్లు ప్రజెంట్ చేయడం ఆసక్తికరంగా వుంది. దీనికి మూడు వేర్వేరు ప్రాంతాలు, క్లైమాక్స్ యాడ్ చేశారు. అనూప్ భండారి ఎక్సయిటింగ్ డీటెయిల్స్ తో విజువల్ ప్యాడ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చారు.

'కిచ్చా సుదీప్‌తో అనూప్ భండారి సినిమా చేస్తున్నారని మొదట విన్నప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాం. విక్రాంత్ రోనా తెలుగులో విజయవంతమైంది. ఈ కొలాబరేషన్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. బిల్లా రంగ బాషా కథ విన్నప్పుడు, ఇది మేమే నిర్మించాలి అనే నమ్మకం కలిగింది. సూపర్‌స్టార్ కిచ్చా సుదీప్‌తో సినిమా చేయడం గొప్ప అవకాశం. షూటింగ్ ప్రారంభం కావాలని, ప్రేక్షకులు బిల్లా రంగ బాషా ప్రపంచాన్ని చూడాలని ఎదురుచూస్తున్నాం' అని నిర్మాతలు తెలిపారు. బిల్లా రంగ బాషా అన్ని ప్రధాన భారతీయ భాషలలో నిర్మాణమౌతుంది. అతి త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

## ప్రగ్యా సర్‌ప్రైజింగ్ షో



తమిళ చిత్రం 'విరాటు' తో 2014లో సినీ రంగ ప్రవేశం చేసిన ప్రగ్యా జైస్వాల్ తెలుగు లో కూడా అదే టైమ్ లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు లో మొదటి సినిమా మిర్చి లాంటి కుర్రాడు సినిమా నిరాశ పరిచింది. మొదటి సినిమా నిరాశ పరచినా కూడా 'కంచె' సినిమాలో నటించే అవకాశం ప్రగ్యాకు వచ్చింది. క్రిష్ దర్శకత్వంలో కంచె సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్ కి జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించింది. ఆ సినిమా తో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఫేమస్ అయ్యింది. కంచె సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలో ప్రగ్యా అందానికి, నటనకు మంచి మార్కులు పడ్డాయి. కంచె సినిమా తర్వాత టాలీవుడ్ లో ప్రగ్యా వరుసగా ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ ఆమె ఎత్తు టాలీవుడ్ లో ఉన్న చాలా మంది యంగ్ హీరోల కంటే కాస్త ఎక్కువగానే ఉంది. దాంతో ప్రగ్యా తో నటించేందుకు చాలా మంది ఆసక్తి చూపించలేదు. కంచె తర్వాత ఆమె చేసిన సినిమాలు కొన్ని పర్వాలేదు అనిపించుకోగా, ఎక్కువ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. అయినా కూడా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. బాలయ్యకు జోడీగా నటించిన అఖండ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయినా కూడా ఆశించిన స్థాయిలో ఈమెకు ఆఫర్లు రాలేదు. సినిమాల్లో ఆఫర్లతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈమె అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.

అన్ని భాషల నెటిజన్స్ ప్రగ్యా జైస్వాల్ యొక్క అందమైన ఫోటోలకు ఫిదా అవుతూ ఉంటారు. నెట్టింట ఆమె షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా మరోసారి ప్రగ్యా జైస్వాల్ అందమైన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈసారి లేత గోధుమ రంగు లో ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

## 'కన్నప్ప' నుంచి 'కాలాముఖ'గా అర్పిత్ రంకా ఫస్ట్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్డేట్ వదులుతున్నారు. సినిమాలోని ప్రతీ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి బజ్ పెంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేయగా.. అవన్నీ మంచి హైప్ క్రియేట్ చేశాయి. తాజాగా మరో పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను టీం విడుదల చేసింది. కన్నప్ప నుంచి కాలాముఖ పాత్రకు సంబంధించి అర్పిత్ రంకా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

గాంధార దేశం.. వాయు లింగం సొంతం చేసుకునే ధ్యేయం.. వేలాది మంది రక్తపాతాన్ని చూసే దాహం.. అడివిని,అడవి వీరుల్ని సైతం అంతం చేసే క్రూరత్వం అంటూ కాలాముఖ పాత్రకు ఇచ్చిన ఎలివేషన్, పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇప్పటికే కన్నప్ప టీజర్‌తో సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయన్న సంగతి తెలిసిందే. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది.



## "35-చిన్న కథ కాదు' యూనివర్సల్‌గా కనెక్ట్ అవుతుంది

### - నిర్మాత సృజన్ యరబోలు



నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది."35-చిన్న కథ కాదు"సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ యరబోలు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మీరు మూవీస్ లోకి ఎలా వచ్చారు ?**

-ఫస్ట్ డిస్ట్రిబ్యూటర్ ని. ఓవర్సీస్ లో దాదాపు 70 సినిమాలని డిస్ట్రిబ్యూషన్ చేశాను. 2015లో స్టార్ట్ చేశాను. మొదటి సినిమా కంచె. అక్కడ నుంచి డిస్ట్రిబ్యూషన్ చేసుకుంటూ వచ్చాను. 'మను' సినిమాతో నిర్మాతగా మారాను. ఆ సినిమా సెప్టెంబర్ 6నే విడుదలైయింది. నా టెన్త్ ఫిలిం '35-చిన్న కథ కాదు' కూడా సెప్టెంబర్ 6నే విడుదల కావడం ఆనందంగా వుంది. ఇప్పటివరకూ నేను చేసినవన్నీ కంటెంట్ బేస్డ్ ఫిలిమ్స్.

-కాన్సెప్ట్‌తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ వుండే కథలు చేస్తూ ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాను. ఓ నాలుగు వందల కథలు విని అందులో ఓ ఐదు కథలు సెలెక్ట్ చేసుకున్నాను. ఆ ఐదు కూడా పూర్తి సంతృప్తిని ఇవ్వలేదు. ఏదైనా చేస్తే జనాలకు గుర్తుండిపోవాలి. క్లాసిక్ గా నిలిచిపోవాలి. మహానటి, జర్సీ, సీతారామం లాంటి కథ కోసం వెదుకుతున్న సమయంలో నాకు వచ్చిన కథ '35-చిన్న కథ కాదు'.

**'35-చిన్న కథ కాదు'లో కమర్షియల్ ఎలిమెంట్ ఏమిటి?**

-మదర్ సెంటిమెంట్ కి మించిన కమర్షియల్ ఎలిమెంట్ ఏది లేదు. ఇందులో అది అద్భుతంగా కుదిరింది. కథ, స్క్రీన్ ప్లే పెర్ఫెక్ట్ గా వుంటాయి. ఓ పెద్ద హీరో ఈ సినిమా చూసి వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ థియేటర్ కి పంపించే కథ అని కాంప్లిమెంట్ ఇచ్చారు. అది నేను నమ్ముతున్నాను. సినిమా విడుదల తర్వాత టాక్ స్ప్రెడ్ అవుతుంది. వైల్డ్ ఫైర్ లా సినిమా అంతాట వ్యాపిస్తుంది. సినిమాని అందరూ వోన్ చేసుకుంటారు. ఇది థియేటర్ కోసం చేసిన సినిమా. తిరుపతి, అక్కడ ఓ ఇల్లు, స్కూల్ ఇలా ఓ బ్యూటీఫుల్ వరల్డ్ వుంటుంది. సినిమా చూస్తున్నపుడు ఆడియన్స్ కి ఆ వరల్డ్ లో వున్న ఫీలింగ్ కలుగుతుంది.

-దర్శకుడు నందు ఈ కథని చెప్పినపుడే నేను వెదుకుతున్న కథ దొరికేసిందనే ఫీలింగ్ కలిగింది. కథ విన్నప్పుడు ఎంత ఆనందంతో వున్నాను.. ఈ రోజుకి అదే ఆనందంతో వున్నాను.

**నాగార్జున గారు ట్రైలర్ లాంచ్ చేశారు కదా.. ఆయన రియాక్షన్ ఏమిటి ?**

-నాగార్జున గారు ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయనకి టీజర్, ట్రైలర్ చాలా నచ్చాయి. బిగ్ బాస్ వలన సినిమా మరింత రీచ్ వెళ్ళింది. నాగార్జున గారి వీలుని బట్టి ఫిల్మ్ చూపిస్తాం.

## 'మిస్టర్ సెలెబ్రిటీ' ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్- పరుచూరి వెంకటేశ్వరరావు



సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమాను ఎన్. పాండురంగారావు, చిన్నరెడ్డయ్య సంయుక్తంగా ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద నిర్మిస్తున్నారు. ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. సోమవారం నాడు టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. 'రామాయణం కాలంలో చాకలి వాడు అన్న పుకార్ల మాటలకు సీతాదేవీ అరణ్య వాసం, అగ్ని ప్రవేశం చేయాల్సి వచ్చింది.. కాలం మారింది కానీ ఈ పుకారు మాటల వల్ల పోయే ప్రాణాలు ఇంకా పోతూనే ఉన్నాయి' అంటూ ప్రారంభమైన ఈ టీజర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలన్నీ కూడా ఇందులో ఉన్నాయని అర్థం అవుతోంది. సుదర్శన్ యాక్టింగ్, యాక్షన్ కూడా ఈ టీజర్‌లో హైలెట్ అవుతోంది. రూమర్లు, పుకార్లను బేస్ చేసుకుని ఈ కథను ప్రజెంట్ ట్రెండ్‌కు తగ్గట్టుగా దర్శకుడు రవి కిషోర్ తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. టీజర్ లాంచ్ అనంతరం ఈ కార్యక్రమంలో.. పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. 'నేను, మా తమ్ముడు కలిసి ఈ సినిమాను చూశాం. మా తమ్ముడు చాలా మంచి విమర్శకుడు. సుదర్శన్ బాగున్నాడని, సినిమా బాగుందని మెచ్చుకున్నారు. హీరోల కొడుకులు హీరోలు అవుతుంటారు.. కానీ మా మనవడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. పగ తీర్చుకోవడానికి ఈ జన్మ ఎత్తాను.. ప్రేమ కోసం ఇంకో జన్మ ఎత్తుతాను అని ఖైదీ కథను సింగిల్ లైన్‌లో చెప్పాం అని అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144